# క్రమశిక్షణ తప్పితే చర్యలు తప్పవు- జిల్లా ఏపీ జాషువ



చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:
అత్యవసర పరిస్థితులలో శాంతి భద్రతల పరిరక్షణ స్పెషల్ పార్టీ యొక్క లక్ష్యం అని జిల్లా ఎస్పీ ఏపీ జాషువ తెలిపారు. నగరం లోని స్థానిక జిల్లా సాయుధ దళం ఆఫీస్ నందు జిల్లా ఎస్.పి. పి.జాషువ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది సంక్షేమంలో భాగంగా స్పెషల్ పార్టీ పోలీసులకు దర్బార్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగ నిర్వహణలో సిబ్బంది ఎదుర్కొంటున్న పలు సమస్యల గురించి వివరాలు తెలుసుకొనడానికి తగిన విధంగా సమాధాన పరిచారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ స్పెషల్ పార్టీ సిబ్బంది ప్రత్యేకమైనదని వారి ఉద్యోగ నిర్వహణ కూడా ప్రత్యేకంగా ఉండాలని రానున్న సార్వత్రిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ఎన్నికల సమయంలో మీ సేవలు అన్ని రకాలుగా వినియోగిస్తామని దానికి తగినట్లు రేపటి నుండి ప్రతి రోజు ఉదయం ప్రత్యేక శిక్షణలు నిర్వహిస్తామని తెలిపారు. నిరంతరం నేర్చుకునే తపనతో తమను తాము శక్తివంతులుగా చేసుకుంటూ ఉద్యోగ నిర్వహణ చేయవలెనని, ఉద్యోగ నిర్వహణలో


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శనివారం | 16 మార్చి 2024 | పేజీలు 8


# ఆదిమూలంకు సీటివ్వడం న్యాయమా?

- సత్యవేడులో రెబల్‌గా బరిలో దిగుతా
- విలేకరుల సమావేశంలో టిడిపినేత జెడి రాజశేఖర్



వివరాలు 2 లో

# తిరుపతిలో వేడెక్కుతున్న అభ్యర్థుల ఎంపిక

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా శ్రీనివాస్ తేజ పేరు పరిశీలన... హఠాత్తుగా తెర మీదకు వచ్చిన తేజ పేరు
పార్టీ పరిశీలనలో మొత్తం నలుగురు ఆశావహులు... వైసిపి అభ్యర్థికి దీటైన వ్యక్తి తేజ అని భావిస్తున్న పార్టీ



తిరుపతి ప్రతినిధి, మేజర్ న్యూస్ :
తిరుపతిలో ఎన్నికల కోలాహలం అన్ని పార్టీలలోను కనిపిస్తోంది. వచ్చే ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ప్రధాన పార్టీలు అభ్యర్థుల ఎంపికను సవాల్ గా తీసుకుంటున్నాయి. అందులో భాగంగానే అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఇదివరకే ఎమ్మెల్యే భూమన కుమారుడు, నగర డిప్యూటీ మేయర్ భూమన అభినయ రెడ్డి పేరు ప్రకటించిన విషయం తెలిసిందే. అదే క్రమంలో ప్రధాన ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ ఎన్నికలలో ఒంటరిగా కాకుండా జనసేన,బిజెపి పార్టీలతో పొత్తు పెట్టుకుని ఎన్నికలకు సిద్ధమవుతోంది. తిరుపతి సీటు పొత్తుల్లో భాగంగా జనసేనకు ఇవ్వాలని ఆ పార్టీ అధినాయకులు పట్టుబడుతుండంతోఅదే సమయంలో తిరుపతి సీటు తమకే కావాలంటూ బిజెపి అధినాయకులపై ఒత్తిడి ఇస్తున్నారు దీంతో తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థిగా టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా ఎవరు బరిలో ఉంటారా అన్నది రెండు మూడు రోజుల్లో క్లారిటీ రానుంది. ఇదే క్రమంలో వైసిపితో పాటు, టిడిపి జనసేన, బిజెపిల ఉమ్మడి అభ్యర్థి లకు దీటుగా కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది.

మిగతా 2లో

సైకో జగన్ చేతిలో

# ముస్లింలు పూర్తిగా నష్టపోయారు..!

- ప్రజావ్యతిరేకం మరియు ముస్లింలకు చేసిన మోసానికి వైసీపీకి అంతిమయాత్ర ఖాయం..
- ఓటమిని ముందే ఒప్పేసుకుంటున్న వైసీపీ నాయకులు
- టిడిపి బిజెపి జనసేన కూటమిదే గెలుపని సర్వేలు
- కుప్పంలో లక్ష మెజార్టీ తథ్యం
- కుప్పం నియోజకవర్గం పరిశీలకులు.. గాజుల ఖాదర్ భాషా



కుప్పం, మేజర్‌న్యూస్
సైకో జగన్ చేతిలో ముస్లింలు పూర్తిగా నష్టపోయారని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు.శుక్రవారం నాడు నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు జాకీర్ టిడిపి సీనియర్ నాయకులు సర్దార్ అన్వర్ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి గని ఆధ్వర్యంలో ఎన్టీఆర్ కాలనీ నందుగల మసీదు నందు జరిగిన ప్రార్థనల్లో నియోజకవర్గ ఇన్చార్జి మునిరత్నం నియోజకవర్గం పరిశీలకులు గాజుల ఖాదరబాష రాష్ట్ర టిడిపి కార్యదర్శి గోపి హాజరయ్యారు. ఈ సందర్భంగా గాజుల ఖాదర్ భాష మాట్లాడుతూ.. వైసిపి జెండాను శాశ్వతంగా పాత పెట్టేందుకు రాష్ట్ర ముస్లింలు కుప్పం నియోజకవర్గ ముస్లింలు సిద్ధంగా ఉన్నారని మైనార్టీలకు పూర్తిగా ఇబ్బంది పెట్టింది వైసిపి ప్రభుత్వం అని తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ముస్లింలు సంతోషంగా ఉన్నారని చంద్రబాబు నాయుడు ముస్లింల సంక్షేమ అభివృద్ధి గురించి ఆలోచించారని జగన్ రెడ్డి కేవలం ముస్లింలపై హత్యలు చేయడం .

5లో..

# సీఎం జగనన్నతోనే..పేదవాడి సొంతింటి కల సాకారం

తిరుపతి రూరల్ మండలంలో 11,711 మంది లబ్ధిదారులు... ప్రతిష్టాత్మకంగా నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం
ప్రజా సంక్షేమానికి సంకల్పించే ప్రభుత్వాన్ని గెలిపించుకుందాం... తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పిలుపు
పండుగ వాతావరణంలో.. ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ



చంద్రగిరి , మేజర్‌న్యూస్
పేదవాడి సొంతింటి కల సాకారం దిశగా సీఎం జగన్మోహన్ రెడ్డి కృషి చేశారని తుడా ఛైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతిష్టాత్మకంగా నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం అమలవుతోందని స్పష్టం చేశారు. నిరుపేద ప్రజల సంక్షేమానికి అనేక పథకాలను అందుబాటులోకి తీసుకొచ్చారని కొనియాడారు. శుక్రవారం పండుగ వాతావరణంలో.. తిరుపతి రూరల్ పరిధిలోని 11,711 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలను తుడా ఛైర్మన్ పంపిణీ చేశారు.

మిగతా 2లో

# తప్పు చేశారంటే .. పట్టు పడతారంతే !

- సోమవారం నుండి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలు
- పేపరు లీకైతే ఏ విద్యార్థికి కేటాయించిందో తెలిసిపోతుంది
- ఆధునిక సాంకేతికతతో పరీక్షలు..
- తప్పిదాలకు శిక్ష తప్పదన్న అధికారులు



కోట, మేజర్‌న్యూస్:
మండలంలో పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు విధుల్లో ఉండే ఉద్యోగులు ఏమాత్రం పేపర్ లీక్ కు సంబంధించి తప్పు చేశారంటే పట్టు బడతారంతే. ఇందుకు సంబంధించిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రభుత్వం సమకూర్చుకుంది.

మిగతా 2లో

## శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి



4లో..

## వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలంటూ భారీ ర్యాలీ



4లో..

## ఏ పి పి ఎస్ సి పరీక్షకు హాజరు కానున్న 2,517 మంది అభ్యర్థులు

వివరాలు 2 లో

## ఆక్టోపస్ సిబ్బంది మాక్ డ్రిల్



3లో..


రంజాన్ వేళలు
ఇఫ్తార్ ( సాయంత్రం )
6.25 ( గురువారం )
సహరీ ( ఉదయం )
4.53 ( శుక్రవారం )

## సీఎం జగనన్నతోనే.. పేదవాడి సొంతింటి కల సాకారం



వారిపై కేసులు పెట్టడం ఆలోచన ఇందుకు తిరుపతి రూరల్ మండల కార్యాలయం ఆవరణలోని సమావేశ మందిరం వేదికైంది. మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. రిజిస్ట్రేషన్ పత్రాలు అందుకున్న మహిళలు చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో మధ్యాహ్నం మహిళలకు ఏర్పాటు చేసిన ఆత్మీయ విందులో వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమానికి సంకల్పించే ప్రభుత్వాన్ని గెలిపించుకుందామని మహిళలకు పిలుపునిచ్చారు. నిరుపేదల పక్షపాతిగా సీఎం జగన్ నిలిచారన్నారు. వైఎస్సార్-జగనన్న కాలనీల రూపంలో ఏకంగా పట్టణాలే నిర్మితమయ్యాయని తెలిపారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు' పథకం కింద పెద్ద ఎత్తున గృహ నిర్మాణాలను చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు శరవేగంగా చర్యలు చేపట్టిందన్నారు. నిర్మాణం పూర్తయిన ఇళ్లకు చకచకా విద్యుత్, నీటి సరఫరా కనెక్షన్లను అందచేసిందన్నారు. ఇళ్ల స్థలాల మ్యాపింగ్, జియో ట్యాగింగ్, రిజిస్ట్రేషన్, జాబ్ కార్డ్ అప్లికేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేశారన్నారు. నిరంతరం ప్రజల కోసం పరితపించే నాయకుడు సీఎం జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల మందికి పైగా పేద కుటుంబాలకు పక్కా నివాసాలను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. తిరుపతి రూరల్ మండలం పరిధిలోని 11,711 మంది లబ్ధిదారులకు బ్రాహ్మణపట్టు, కొత్తూరు, దుర్గ సముద్రం, కొటాల, ఐతేపల్లి, తొండవాడ, సంజీవరాయపురం, నెన్నూరు, సీతారాంపురం, చిందేపల్లిలో ఇంటి స్థలాలు కేటాయించారన్నారు. నేడు ఒక్కో ఇంటి స్థలం విలువ రూ.10 లక్షలు ఉంటుందన్నారు. గత ప్రభుత్వాల కన్నా భిన్నంగా నేడు వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం కేటాయించిన ఇంటి స్థలాలకు ఎటువంటి ఖర్చు లేకుండా రిజిస్ట్రేషన్ చేయించి ఇవ్వడం గొప్ప విషయంగా అభివర్ణించారు. సంక్షేమ ప్రభుత్వం కొనసాగాలంటే సీఎం జగనన్నను గెలిపించుకునేందుకు ప్రతి మహిళ సంకల్పించాలని కోరారు. చంద్రగిరి నియోజకవర్గం నుంచి వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను గెలిపించి సీఎం జగనన్నకు కానుకగా ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడిగా, ప్రజలే నా కుటుంబ సభ్యులుగా ప్రజా సేవకు తరిస్తానని హామీ ఇచ్చారు. రిజిస్ట్రేషన్ పత్రం అందుకున్న మహిళలు మాట్లాడుతూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యశోద, వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, ఉప సర్పంచ్ లు, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## తప్పు చేశారంటే .. పట్టు పడతారంతే!

ఈనెల 18వ తేదీ నుండి 30 వరకు పదో తరగతి పరీక్షలు జరుగుతాయి. గత ప్రభుత్వంలో పదవ తరగతి పరీక్షల సమయంలో పేపరు లీకై రాష్ట్రమంతా హల్ చల్ అయ్యేది. అధికార యంత్రంగం ఎంత పగడ్బందీ చర్యలు తీసుకున్న రాష్ట్రంలో ఎక్కడో ఒక చోట పేపర్ లీకు వార్తలు వెలుగు చూసేది. వైయస్సార్సీపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యారంగం అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించింది. ప్రస్తుతం అలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్త పడుతోంది. పొరపాటున ఎవరైనా పేపరు లీక్ చేసినా ఆ ప్రశ్న పత్రం ఏ సెంటర్ నుండి వచ్చింది ఆ సెంటర్లోని ఏ గది విద్యార్థికి సంబంధించినది కూడా ఇట్టే తెలిసిపోయే సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రభుత్వం తీసుకొచ్చింది. ప్రశ్నాపత్రం బయటకు తీసుకువచ్చి జిరాక్స్ తీయించినా.. ఫోటో తీసినా అందులో పొందుపరచిన కంటికి కనిపించని నంబరు ఆధారంగా ఏ కేంద్రానికి చెందిన విద్యార్థికి చెందినదో తెలిసిపోతుంది. తద్వారా బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీఈవో హెచ్చరించారు.కావున అసలు కారకులపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. పరీక్ష నిర్వహణ విధుల్లో ఉండే ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలి. ఏమాత్రం అలసత్వం ప్రదర్శించిన ఇబ్బందులు తప్పవు. ప్రతిరోజు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని 8:30 గంటల నుంచే కేంద్రంలోకి అనుమతిస్తారు. విద్యార్థులు చరవాణి ,లాప్ టాప్, ఇయర్ ఫోన్లు, స్మార్ట్ వాచ్, బ్లూటూత్ లాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురాకూడదు. నిబంధనలు ఉల్లంఘన జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అవయవదానంపై అవగాహన అవసరం : డాక్టర్ రవి ప్రభు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**అవయవ దానంపై అవగాహన అవసరమని రుయా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రవి ప్రభు తెలిపారు. రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సుబ్రహ్మణ్యం అనే రోగి మృతి చెందాడు. ఆయన అవయవాలను ఇతర రోగులకు అందించేందుకు వారి కుటుంబ సభ్యులందరికీ అంగీకరించడంతో కళ్ళు దానం చేశారు. రుయా ఆస్పత్రి లో చికిత్స పొందుతూ చనిపోవడం జరిగింది. ఆయన తండ్రి జి .చిన్నయ్యా కుమారుడి నేత్రాలను దానం చేయడానికి ముందుకు వచ్చారు. రుయా కంటి విభాగము వైద్యులు ఆధ్వర్యంలో జి .సుబ్రమణ్యం నేత్రాలను సేకరించి నేత్ర విభాగ, నేత్ర నిధి బ్యాంకులో డిపాజిట్ చేశారు. నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులు, చనిపోయిన వ్యక్తి తల్లిదండ్రులు జి. చిన్నయ్యా, జి.వెంకటమ్మ, ఇరువురి సమ్మతితో ఆయన నేత్రలు తీసుకొని నేత్ర విభాగ టెక్నీషియన్ ఎస్. రమేష్, నేత్రాలను సేకరించి, నేత్ర బ్యాంకులో భద్రపరిచారు. నేటి యువత తన తదనంతరం అవయవ దానాలకు, నేత్ర దానాలకు, ముందుకు వస్తున్నారని, కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో నేత్రాలను సేకరిస్తున్నారు. రుయా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ జి రవి ప్రభు, మాట్లాడుతూ పేద రోగులు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు ఈ అవయవాలను వారికి అమర్చుడానికి ఇలాంటి అవయవ దానాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ప్రజలు ఎవరైనా నేత్ర దానం చేయాలంటే ఈ క్రింది ఫోను నెంబర్‌కు సంప్రదించవచ్చును, సెల్ నెంబర్: 8500880126, ఈ కార్యక్రమంలో ఐ బ్యాంక్ టెక్నీషియన్ ఎస్ .రమేష్, ఎస్ వి వైద్య కళాశాల పి.ఆర.ఓ.వీర కిరణ్ పాల్గొన్నారు.

## క్రమశిక్షణ తప్పితే చర్యలు తప్పవు

మీరు ఎదురుకుంటున్న సమస్యలు ఏమైనా ఉంటే నిర్భయముగా తెలియ చెప్పవచ్చునని ముఖ్యంగా క్రమశిక్షణ, ఉద్యోగ నిర్వహణ పట్ల నిబద్దత, ని జాయితీ పాటిస్తూ స్పెషల్ పా ర్టీ యొక్క ఔనత్యం చాటాలని చెప్పారు . స్పెషల్ పార్టీ సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వర్తించేటట్లు చేయడమే కాకుండా సిబ్బంది సంక్షేమం చూడడం కూడా తన కర్తవ్యం అని ఈ విషయంలో తాను ఎల్లప్పుడు ముందుంటానని, ఉండడానికి ప్రత్యేక బ్యారక్ లు కూడా ఏర్పాటు చేస్తామని ఎవరికి ఎటువంటి సమస్య వచ్చిన నన్ను నేరుగా కలిసి సమస్యను విన్నవించుకోవచ్చునని తెలిపారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం లాంటిది

కార్వేటినగరం, మేజర్‌న్యూస్:జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం లాంటిదని జిల్లా వ్యాధి నిరోధక టీకాలు అధికారి డాక్టర్ రవి రాజు అన్నారు. కార్వేటి నగరం మండలం ఎం ఎం విలాసం పంచాయతీ సచివాలయంలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి రాజ్ మాట్లాడుతూ పేదలకు గ్రామీణ ప్రాంతాలు నివసిస్తున్న ప్రజలు ఏదైనా అనారోగ్యం చేసే వెంటనే స్థానిక ప్రాథమిక ఆరోగ్య ఆరోగ్య కేంద్రంలో గాని, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో వైద్యం చేసుకోవాలన్నారు. అనంతర రోగులకు వైద్య పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సర్పంచ్ భారతి, మండల వైయస్సార్ పార్టీ కన్వీనర్ శేఖర్ రాజు, కృష్ణాపురం జలాశయం మాజీ అధ్యక్షులు చందు రాజు వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.



## ఆదిమూలంకు సీటివ్వడం న్యాయమా?

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:సత్యవేడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కోసం తాను, తన అనుచరులు ఎంతో కష్టపడి పార్టీ బలోపేతం కోసం పనిచేశామని, వైసీపీ ఫిరాయింపుదారుడుగా ముద్ర వేసుకున్న ఆదిమూలంకు టిడిపి అధిష్టానం ఎలా సీటు కేటాయిస్తారని, ఇది అన్యాయం గాక ఇంకేమని టిడిపి నేత జెడి రాజశేఖర్ ప్రశ్నించారు. శుక్రవారం తిరుపతి నగరదిలోని రాజశేఖర్ నివాసంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. సత్యవేడు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిత్వాన్ని అధిష్టానం పునరాలోచించి తమకు సీటు కేటాయించకుంటే తాను రెబెల్ గా పోటీ చేస్తానని స్పష్టం చేశారు. 2019 ఎన్నికల్లో తాను పోటీ చేసి ఓటమిని చవి చూసినప్పటికీ నియోజకవర్గంలో తన సొంత నిధులతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేశానన్నారు. తెలుగుదేశం పార్టీలో కనీసం సభ్యత్వం లేని వ్యక్తి ఆదిమూలం అని, అటువంటి వ్యక్తికి ఎమ్మెల్యే సీటు కేటాయించడం పట్ల స్థానిక టిడిపి క్యాడర్ తీవ్ర అసహనంతో ఉన్నారన్నారు. ఆదిమూలం టిడిపి తరపున పోటీ చేస్తే స్థానిక టిడిపి వారే ఓటమిని చవి చూపిస్తారని, ఈ విషయాన్ని అధిష్టానం గుర్తుపెట్టుకోవాలన్నారు. రాజశేఖర్ కుమార్తె మౌనిక మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ఎంతో నమ్మకంగా ఉంటూ, నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేశామని, తన తండ్రి కుటుంబాన్ని పక్కనపెట్టి నియోజకవర్గంపై శ్రద్ధ ఉంచి అభివృద్ధి కార్యక్రమాలను, పార్టీ వ్యవహారాలను చూసుకునే వారిని, ఇంత అంకితభావంతో పనిచేస్తున్న రాజశేఖర్ ను కాదని ప్రత్యర్థి పార్టీ నుండి వచ్చిన వ్యక్తికి సీటు కేటాయించడం పట్ల ఒక దశలో బాగోద్వేగానికి లోనయ్యారు. తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడుతున్న సమయంలో అధికార పార్టీ నాయకులు తమపై అక్రమ కేసులు పెట్టి వేధించారని, వీటన్నింటినీ దిగమింగుకొని పార్టీ కోసం, ప్రజల కోసం పనిచేసిన తమను గుర్తించకపోవడం టిడిపి పార్టీకే నష్టం కలిగిస్తుందన్నారు. సత్యవేడు నియోజకవర్గ పరిధిలో మాఫియాలుగా ఏర్పడి సహజ సంపదలను యదేచ్ఛగా దోచుకుంటుంటే అడ్డుపడ్డామని, అధికార దర్పంతో కోట్ల రూపాయలు వెనకేసుకున్న వారు నేడు పార్టీ మారితే ప్రజలు ఆదరిస్తారని అనుకోవడం వారి అవగాహన రాహిత్యానికి 2024 ఎన్నికల్లో సత్యవేడు నియోజకవర్గ ప్రజలు చెప్పే తగిన గుణపాఠం నిదర్శనంగా నిలుస్తుందన్నారు. టిడిపి అధిష్టానం సత్యవేడు నియోజకవర్గ అభ్యర్థిపై పునరాలోచన చేసుకోవాలని, లేనిపక్షంలో చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు ఫోటోలు వెంటపెట్టుకొని పర్యటిస్తూ రెబల్ అభ్యర్థిగా పోటీ చేస్తారని మౌనిక స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాజశేఖర్ భార్య, కుమార్తెలు పాల్గొన్నారు

## తిరుపతిలో వేడెక్కుతున్న అభ్యర్థుల ఎంపిక

ఇటీవల తిరుపతిలో బహిరంగ సభను నిర్వహించిన షర్మిల రెడ్డి కాంగ్రెస్ పార్టీలో నూతన ఉత్తేజాన్ని నింపింది. దీంతో ఇంతకాలం స్తబ్దంగా ఉన్న కాంగ్రెస్ పార్టీలోని నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేందుకు సిద్ధమవుతున్నారు. ఎన్నికలలో దీటైన అభ్యర్థిని నిలబెడితే తాము దగ్గరుండి గెలిపించుకుంటామని పిసిసి చీఫ్ షర్మిల రెడ్డికి స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగింది. అందులో భాగంగానే తిరుపతికి చెందిన యువ వ్యాపారవేత్త బలిజ సామాజిక వర్గానికి చెందిన శ్రీనివాస్ తేజ పేరును పార్టీ అధిష్టానం పరిశీలిస్తోంది. ఈయన తిరుపతి కి చెందిన అప్పటి మున్సిపల్ చైర్మన్ గురవారెడ్డి, లోక్ సభ స్పీకర్ గా పనిచేసిన అనంతశయన అయ్యంగార్ లకు సమకాలికుడిగా గుర్తింపు పొందిన డైమండ్ శ్రీనివాసులు స్వయానా మనవడు కావడం గమనార్హం. తిరుపతిలో ఒకప్పుడు రాజకీయాలను శాసించిన డైమండ్ శ్రీనివాసులు కాంగ్రెస్ పార్టీ నుంచి రాష్ట్రస్థాయిలో అనేక పదవులలో కొనసాగడం జరిగింది. ఈయన కొడుకు ఎం.ఎస్ కొటేశ్వరరావు కూడా స్టూడెంట్ లీడర్ గా, కాంగ్రెస్, తెలుగు దేశం పార్టీలలో క్రియాశీలకంగా వ్యవహరించారు. ప్రస్తుత ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి తో చదువుకునే రోజుల్లోనే ఆయనతో కలిసి స్టూడెంట్ ఎన్నికలలో పోటీ పడిన సందర్భాలు ఉన్నాయి. అలా తాత,తండ్రి ఇద్దరి నుంచి రాజకీయ వారసత్వాన్ని అందుకున్న శ్రీనివాస్ తేజ రానున్న అసెంబ్లీ ఎన్నికలలో ప్రజాసేవకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ లో ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీ ను స్థాపించి నడిపించిన శ్రీనివాస్ తేజ చెన్నై బెంగళూరు ముంబై పూణే వంటి నగరాల్లోనూ వ్యాపారాలను నిర్వహిస్తూ పెద్ద సంఖ్యలో నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నారు. అందులో తిరుపతికి చెందిన వారే దాదాపు 50 శాతం అతని వ్యాపార సంస్థలలో ఉద్యోగులుగా ఉండడం గమనార్హం. ఇప్పటికీ తిరుపతిలోని అనేకమంది నిరుద్యోగులకు తన సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుండటం విశేషం. కాంగ్రెస్ పార్టీలోనూ అనేక పదవులు...2009-2012 వంకుయువజన కాంగ్రెస్ జిల్లా కోఆర్డినేటర్ గా తేజ వ్యవహరించారు.బలిజ సామాజిక వర్గానికి చెందినవాడు కావడం, స్థానికంగా తన సామాజిక వర్గం పాటు అన్ని వర్గాల ప్రజలతో మంచి సంబంధాలు, మంచి పరిచయాలు ఉండటంతో పాటు క్లీన్ ఇమేజ్ ను తేజ సొంతం చేసుకున్నారు. అదే క్రమంలో పదేళ్ల క్రితం హెల్పింగ్ హాండ్స్ అనే స్వచ్ఛంద సేవ సంస్థను స్థాపించడంతోపాటు తిరుపతి చుట్టుపక్కల అనేక గ్రామాలలో లెక్కకు మించిన సేవా కార్యక్రమాలను చేసిన తేజ యువజన విభాగంలో ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకున్నాడు. ఇప్పటికే తేజ తో కలిసి స్వచ్ఛంద సేవా సంస్థలో కలిసి పని చేసిన అతని స్నేహితులు తిరుపతి 50 డివిజన్లో లెక్కకి మించి ఉండడం విశేషం. ఇప్పటికీ పేదరికంతో ఆకలితో అలమటించే పేదవారికి నేనున్నా అంటూ ఫుడ్ సరఫరా దీనితోడు ప్రతిభ ఉండి చదువులో రాణించలేకపోతున్న అనేకమంది పేద విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, యూనిఫామ్ సాయం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇప్పటికే తిరుపతిలో హెల్పింగ్ హాండ్స్ అంటే టక్కున గుర్తుకు వచ్చే పేరు శ్రీనివాస్ తేజ. ప్రస్తుతం ఇతని సేవలను కాంగ్రెస్ పార్టీ గుర్తించింది శ్రీనివాస్ తేజ వాళ్ళ కుటుంబానికి ఉన్న రాజకీయ నేపథ్యంలో తిరుపతిలో ఉన్న బందు వర్గం తో పాటు ఇతరత్రా అన్ని అంశాలను లెక్కల్లోకి తీసుకున్న పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి ఆ దిశగా శ్రీనివాస తేజ అభ్యర్థిత్వాన్ని పరిశీ లిస్తోంది. తేజ తో పాటు ఇదివరకే తిరుపతి అభ్యర్థిగా తమకు అవకాశం ఇవ్వాలంటూ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు యార్లపల్లి గోపి, ఆ పార్టీ రాష్ట్ర నాయకులు దొడ్డారెడ్డి రాం భూపాల్ రెడ్డి, మరో సీనియర్ నాయకులు మాంగాటి గోపాల్ రెడ్డి తో పాటు తదితరులు ఆశావహులుగా పోటీపడేందుకు సిద్ధమవుతున్నారు.అయితే ఇందులో యువకుడు ఉత్సాహవంతుడు సేవా నిరంతరం సేవా కార్యక్రమాల్లో నిమగ్నమై ఉన్న శ్రీనివాస తేజ పేరును ఆ పార్టీలోని ముఖ్యమైన నాయకులే మద్దతు తెలుపుతూ ఉండడం విశేషం. దీంతో పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి సైతం అందరి మద్దతు ఉన్న శ్రీనివాస తేజ పేరును తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించే అవకాశం ఉందని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు పైగా టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఎవరిని తెలియకపోయినా వైసిపి అభ్యర్థి భూమన అభినయ్ రెడ్డికి దీటైన అభ్యర్థిగా పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి భావిసోంది. అందులో భాగంగానే యువకుడు,యూత్ లో మంచి ఫాలోయింగ్ ఉన్న శ్రీనివాస తేజ పేరును పార్టీ తుది జాబితాలో ఎంపిక చేసే అవకాశం ఉందని చెబు తున్నాయి

## నేడు జాతీయ లోక్ అదాలత్

### జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి డాక్టర్ కరుణకుమార్



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** సుప్రీంకోర్టు ఉత్తర్వులు, రాష్ట్ర హైకోర్టు సూచనలు మేరకు జిల్లాలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీని యర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ.కరుణ్ కుమార్ తెలి పారు. శుక్రవారం స్థానిక జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయ సేవా భవనం నందు ఈ నెల 16 న శని వారం జిల్లాలో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ నిర్వహణపై మీడియా సమావేశము నిర్వహి ంచా రు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఆదేశాలు, రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వుల మేరకు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి సూచనలు ప్రకారంగా శని వారం ఉమ్మడి చిత్తూరు జిల్లా కేంద్రం తో పాటుగా 13 మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వ ర్యంలో 37 బెంచ్ లు ద్వారా జాతీయ లోక్ అదా లత్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జా తీయ లోక్ అదాలత్ ముఖ్య ఉద్దేశం మామూలుగా కోర్టులలో తీర్పు చెప్పినప్పుడు ఒకరు విజయం సాధిస్తే మరొక్కరు అపజయ అవుతారని, దీనికి విభిన్నమైన రీతిలో లోక్ అదాలత్ లో కక్ష దారులు మధ్య వర్తిత్వం ద్వారా మాట్లాడుకోవడం తో వివాదన్ని సున్నితంగా పరిష్కారం చేసుకోవడం జరుగుతు ందన్నారు. రాజ్యాంగం ప్రజలకు కల్పిస్తున్న సమ న్యాయం, సామాజిక న్యాయం, సత్వర న్యాయం కోసం గౌరవ సుప్రీంకోర్టు వారు అనేక సందర్భాలలో కక్ష దారులకు సత్వర న్యాయం అందించుటకు లోక్ అదాలత్‌ను నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా ప్రధాన న్యాయ మూర్తి ఇ. భీమారావ్ ఆధ్వ ర్యంలో శనివారం ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 37 బెంచ్ ల ద్వారా 1500 కేసులను రాజీ చేయుటకు గురించడం జరిగిందని,ముందస్తుగానే ప్రీ లోక్ అదాలత్ బెంచీలు ద్వారా మధ్యవర్తిత్వం జరిపి 4 00 వం దల కేసులు పరిస్కారం చేయడం జరిగి ందన్నా రు.లోక్ అదాలత్ లో భూ సమస్యలు, సివిల్, క్రిమినల్, ఎక్సైజ్, బ్యాంక్స్,ప్రవేటు చిట్ ఫండ్ కంపెణిలు, బీమా సంస్థల, చెక్ బౌన్స్, బి ఎస్ యన్ యల్, యం.వి.ఐ, భార్యాభర్తలకు సంబంధించి కే సులు పరిష్కరం చేసుకోవచ్చునని తెలిపా రు.శని వారం జిల్లాలో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో న్యాయ మూర్తులు,న్యాయ వాదులు,రెవిన్యూ, పోలీసు, బ్యాంకు అధికారులు ,చిట్ ఫండ్ కంపిణి లు, భీమ సంస్థ ప్రతినిధులు, కక్షదారులు పాల్గొని జిల్లాలో ఎక్కువ కేసులు పరిష్కరించి చిత్తూరు జిల్లా ను రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో ఉండేలా సహ కరించాలని తెలిపారు.

## గ్రామ సచివాలయం ప్రారంభోత్సవం

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలు గ్రామ సచివాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి సతీమణి బియ్యపు శ్రీ వాణి రెడ్డి మరియు సచివాలయం సిబ్బంది రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు వయ్యాల కృష్ణా రెడ్డి, ఎంపీపీ చెంగల్రాయులు, వైస్ ఎంపీపీ భానుమూర్తి యాదవ్, ముచ్చివోలు సర్పంచ్ నరసింహులు, యుగంధర్, వయ్యాల మనోహర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, గురునాథం, సురేంద్ర యాదవ్, డి వి రమణ, మధు మోహన్ రెడ్డి, లాలపేట మల్లి మొదలియర్,రఘు రెడ్డి, ఊట రమేష్, గోవింద్ రెడ్డి, వెంకటేష్ యాదవ్,రామచంద్ర రెడ్డి, మద్దిల ప్రకాష్, పసల కృష్ణయ్య మరియు నాయకులు పాల్గొన్నారు.



## ఏ పి పి ఎస్ సి పరీక్షకు హాజరు కానున్న 2,517 మంది అభ్యర్థులు

### డి ఆర్ ఓ పుల్లయ్య



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఈ నెల17న గ్రూప్ పరీక్షలు జిల్లాలో మూడు కేంద్రాలలో నిర్వహించ బడు తున్నాయని, ఈ పరీక్షల నిర్వహణకు అత్యంత పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తి చేయడమైనదని డి ఆర్ ఓ బి. పుల్లయ్య పేర్కొన్నారు. శనివారం డిఆర్ఓ ఛాంబర్ లో జిల్లాలో గ్రూప్ పరీక్షల నిర్వహణ పై సి – సెక్షన్ సూపరి ంటెంట్ గుణ శేఖర్ రెడ్డి, ఏ పి పి ఎస్ సి సెక్షన్ ఆఫీసర్ అమ్మాజి, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ నాగలక్ష్మి లతో కలసి వైద్య, ఏ పి ఎస్ ఆర్టిసి, పోలీస్ తదితర శాఖల అధికారులతో డిఆర్ఓ సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఆర్ఓ బి. పుల్లయ్య మాట్లాడుతూ జిల్లాలో 2,517 మంది అభ్యర్థులు మూడు పరీక్షా కేంద్రాలైన ఎస్ వి సెట్, ఆర్ వి ఎస్ నగర్, సీత మ్స్ కాలేజీ, చిత్తూరు, పివికెఎన్ డిగ్రీ కళాశాల, చిత్తూరులో పరీక్షలు రాయ నున్నారని తెలిపారు. గ్రూప్ – పరీ క్ష లకు సంబంధించి పేపర్ –1 ఉద యం 10 గం.ల నుండి మ.12 గం. ల వరకు, పేపర్ –2 మ. 2గం.ల ను ండి సా.4 గం.ల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. పేపర్ –1 పరీక్షల కొరకు అభ్యర్థులను ఉ.9 గం.ల నుండి 9.45 వరకు, పేపర్ –2 కొరకు మ.1 గం. నుండి మ.1.45 వరకు మాత్రమే పరీక్షా కేంద్రాలలోకి అనుమతించడం జరుగుతుందని, క్షణం ఆలస్యం అయినా అనుమతి ఉండదని, అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించాలన్నారు. పరీక్షకు హాజరగు సమయంలో ఏదైన ప్రభుత్వ గుర్తింపు కార్డులను తమ వెంట తీసుకురావాలని తెలిపారు. పరీక్షల నిర్వహణ, పర్యవేక్షణ కొరకు లైజన్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెండెంట్లను ఏర్పాటు చేయడమైనదన్నారు.ఈ పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి అయ్యాయని, పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆదేశాల మేరకు సీసీ కెమెరాలు నియంత్రణలో ఈ పరీక్షలు నిర్వహించ బడతాయని అన్నారు. పరీక్షా సమయం పూర్తి అయ్యే వరకు అభ్యర్థులు హాల్ నుండి బయటకు వెళ్ళడానికి అనుమతి ఉండదని తెలిపారు. పరీక్షా సమయంలో పరీక్షా కేంద్రాలలో విద్యుత్ అంతరాయం లేకుండా ఉండేలా విద్యుత్ శాఖ అధికారులు, ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తు ఉండేలా పోలీస్ అధికారులు, అభ్యర్థులకు కావాల్సిన ఓఆర్ఎస్ పాకెట్, ఇతర వైద్య సదుపాయాలు ఏర్పాటు చేసేలా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను, పరీక్షా కేంద్రాలకు సమయానికి అభ్యర్థులు చేరుకునేలా బస్సులను నడపాలని ఆర్ టి సి అధికా రులను ఆదేశించారు. పరీక్షా కేంద్రంలోకి హాల్ టికెట్, బాల్ పెన్ను ను మాత్రమే అనుమతించడం జరుగు తుందని,పరీక్షాకేంద్రం లోకి సెల్ ఫోన్లు,డిజిటల్ ఫోన్లు,ఇతర సాంకేతిక పరమైన వస్తువులను అనుమతిం చంని తెలిపారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించి 144 సెక్షన్ చేయాలని తహశీల్దార్లను ఆదేశించడ మైనదన్నారు. అభ్యర్థుల కొరకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షా కేంద్రాల వివరాలు, పరీక్ష సమయం తదితర వివరాల సందేహాల నివృత్తికి కలెక్టరెట్ నందు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెం:9491077356 కు ఫోన్ చేయవచ్చునని తెలిపారు.ఈ సమావేశానికి ట్రాన్స్కో జేఈ దేవ ప్రకాష్, ఆర్టిసి చిత్తూరు డిఎం కృష్ణమూర్తి, వైద్యశాఖ అధికారి రాజారావు, సి ఐ విశ్వనాథ రెడ్డి, కలెక్టరెట్ సం బ ంధిత సెక్షన్ అధికారులు, పాల్గొన్నారు.

## బొజ్జల సుధీర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన సరస్వతి కండ్రిగ తెలుగుదేశం కార్యకర్తలు



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం బీజేపీ జనసేన ఉమ్మడి అభ్యర్థి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి తనయుడు బొజ్జల వెంకటసుదీర్ రెడ్డికి అధికారికంగా టికెట్ నియమించడం తో బాణాసంచా పేల్చుతూ గ్రామంలోని కార్యకర్తలకు స్వీట్లు పంచుతూ ఆనందంలో పార్టీ అధిష్టానానికి ధన్యవాదములు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పేడు మండలం సరస్వతి కండ్రిగ గ్రామములో టిడిపి కమిటీ మెంబర్ బి రాంబత్తైయ్య అధ్వర్యంలో కార్యకర్తలు మాజీ విద్యాకమిటి చైర్మన్ అరగొండ్రం మునెయ్య చిర్రా బాలసుబ్రమణ్యం బుద్ధి రవి కె శ్రీహరి కె చిన్న బత్తిరెడ్డి బుద్ధి రాజగోపాల్ అర్ మురగా రెడ్డి సి సుధా అర్ సాంబయ్య పి చంద్రయ్య ఎన్ చెంగలరాయులు సి చెంగలరాయులు ఎస్ మని తదితరులు పాల్గొన్నారు.

### నాలుగు లక్షల 77 500

## పంచాయతీ ఆదాయం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీలో వేలం పాట, వారపు సంత ద్వారా మూడు లక్షల 36 వేల 500 రూపాయలు, జంతువధ శాల ద్వారా 51000, దినసరి కూరగాయలు మార్కెట్ 60 వేలు, బస్టాండ్ 30000 రూపాయలు ఆదాయం వచ్చినట్లు పంచాయతీ కార్యదర్శి మణి తెలిపారు. ఈ వేలంపాటలో పంచాయతీ సర్పంచ్ ధనంజయవర్మ అధ్యక్షతన జరిగింది, ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ నాగరాజన్, ఈ వోపీఆర్డి లక్ష్మీపతి, ఏవో రవికుమార్, వా ర్డు సభ్యులు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.



## అక్టోపస్ సిబ్బంది మాక్ డ్రిల్



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో ఆక్టోపస్ సిబ్బంది మాక్ డ్రిల్ నిర్వహించారు. గురువారం అర్ధరాత్రి శ్రీవారి ఆలయం పరిసర ప్రాంతాల్లో భక్తుల భద్రత, ఆలయ భద్రత దృష్ట్యా ఆక్టోపస్ దళాలు మాక్ డ్రిల్ చేపట్టింది. అత్యవసర పరిస్థితులు, అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ఎన్‌ఎస్‌జీ., ఏపీ ఆక్టోపస్ బృందంతో కలిసి తిరుమల ఆలయంలో మాక్ డ్రిల్ చేపట్టారు. ఈ మాక్ డ్రిల్ లో దాదాపు 40 మంది ఏపీ ఆక్టోపస్., 140 మంది ఎన్‌ఎస్‌జీ కమాండో సిబ్బంది శ్రీవారి ఆలయంలో ఏకాంత సేవ పూర్తి అయిన తర్వాత భక్తులు లేని సమయంలో వీరు మాక్ డ్రిల్ ను నిర్వహించారు. అనుకోని సంఘటన ఎదురైనా వెంటనే ఎలా ప్రతిఘటించాలని అనే విధంగా మాక్ డ్రిల్ నిర్వహించడం అనవాయితీ. అర్ధరాత్రి చేసిన మాక్ డ్రిల్‌లో శ్రీవారి ఆలయం లోపల నిర్వహించారు. మాక్ డ్రిల్‌కి మీడియాకు సైతం అనుమతి నిరాకరించారు. ఏడాదికోసారి ఇలా మాక్ డ్రిల్ నిర్వహిస్తారు.

## ఎస్సై ఇంట్లో చోరీ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పదవీ విరమణ పొందిన ఎస్సై ఇంట్లో దొంగలు చొరబడి బంగారం, వెండి, వస్త్రాలు చోరీకి గురైన సంఘటన తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీపురం పంచాయతీ శ్రీనగర్ కాలనీలో చోటుచేసుకుంది. పోలీసులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పదవి విరమణ పొందిన ఎస్సై రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీపురం పంచాయతీ శ్రీనగర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. ఇంట్లో ఒంటరిగా ఉన్న మహిళను దుండగలు కత్తితో బెదిరించి 10 సవర్ల బంగారం, 2 కేజీలు వెండితో పాటు వస్త్రాల చోరీకి గురైనట్లు తెలిపారు. ఈ సంఘటన శనివారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో ముగ్గురు వ్యక్తులు ఇంటిలోకి చొరబడి చోరీకి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. మహిళ మెడపై కత్తి పెట్టి నగలతో పాటు బీరువాలో ఉన్న విలువైన వస్తువులు దొంగలించారు. దుండగులు పారారైన తర్వాత పక్కనే ఉన్న స్నేహితులతో కలిసి పోలీసులకు బాధితురాలు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి పోలీసులు క్లూస్ టీం ద్వారా ఆధారాలు సేకరిస్తున్నారు. బాధితురాలు తిలకవతి ఫిర్యాదు మేరకు రూరల్ పోలీస్ స్టేషన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పులివర్తి నానికి అభినందనలు



పులివర్తి నానిని సన్మానిస్తున్న టిడిపి నాయకులు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ అభ్యర్థిగా పులివర్తినానిని ఖరారు చేయడంతో వెదురుకుప్పం మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు అభిన ందనలు తెలిపారు. శుక్రవారం పులివర్తి నానిని జీడి నెల్లూరు టి ఎన్ టియుసి అధ్యక్షులు గాలి బాబు నాయుడు ఆధ్వర్యంలో ఘ నంగా సన్మానించి అభినందనలు తెలిపారు. పులివర్తి నానిని కలి సిన వారిలో జిల్లా యువత వైస్ ప్రెసిడెంట్ చంద్రబాబు రెడ్డి, తె లుగు దేశం పార్టీ నాయకులు ముని రాజారెడ్డి, దుద్దాల బాబు నా యుడు తదితరులున్నారు.

## టీటీడీకి ద్విచక్ర వాహనం విరాళం



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారికి శుక్రవారం ద్విచక్ర వాహనం విరాళంగా అందింది. ఢిల్లీకి చెందిన హీరో మోటార్స్ కార్పోరేషన్ నిర్వాహకులు ఈ మేరకు రూ.1.30 లక్షలు విలువైన హీరో ఎక్స్‌ట్రిమ్ 125 సిసి ద్విచక్ర వాహనాన్ని అందజేశారు. శ్రీవారి ఆలయం ఎదుట జరిగిన కార్యక్రమంలో హీరో మోటార్స్ సంస్థ ప్రతినిధులు లక్ష్మీషా ఈ మేరకు ద్విచక్రవాహనం తాళాలను ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల డి.ఐ. సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు లక్షల 77 500 పంచాయతీ ఆదాయం

కార్వేటి నగరం **మేజర్‌న్యూస్ :** పం చాయతీలో వేలం పాట, వారపు సంత ద్వారా మూడు లక్షల 36 వేల 500 రూపాయలు, జంతువధ శాల ద్వారా 51000, దిన సరి కూరగాయలు మార్కెట్ 60 వేలు, బస్టాండ్ 30000 రూపా యలు ఆదాయం వచ్చినట్లు పంచాయతీ కార్యదర్శి మణి తెలి పారు. ఈ వేలంపాటలో పంచాయతీ సర్పంచ్ ధనంజయవర్మ అధ్యక్షతన జరిగింది, ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ నాగరాజన్, ఈవోపీఆర్డి లక్ష్మీపతి, ఏవో రవికుమార్, వార్డు సభ్యులు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.



# వివేక హత్యలో దోషులెవరో తేల్చండి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మాజీ ఎంపీ వైయస్ వివేకా నంద రెడ్డి హత్య జరిగి దాదాపు ఐదేళ్లు కావస్తున్న ఇప్పటివరకు అసలు దోషులెవరో తేల్చి వారికి శిక్షపడేలా ఎందుకు చేయలేదని జగన్ ప్రభుత్వాన్ని టిడిపి నగర అధ్యక్షుడు వట్టికుంట శంకరనారాయణ ప్రశ్నించారు. ఈ మేరకు శుక్రవారం వైకుంఠపురం లోని టిడిపి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. నాడు జగన్మోహన్ రెడ్డి వివేకా హత్య కేసుపై సిబిఐ విచారణ జర పాలని డిమాండ్ చేసిన వ్యక్తి, నేడు అధికారం ఉన్నా దోషులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినాష్ రెడ్డి, భాస్కర్ రెడ్డిలను సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎందుకు కాపాడడానికి ప్రయత్ని స్తు న్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. వివేక హత్య వెనుక ఎవరు న్నారో రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిపోయిందని, ఇప్పటికైనా వివేకా హత్య కేసు నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# కేంద్ర సాయుధ బలగాల కవాతు



**సోమల, మేజర్‌న్యూస్:** ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు కేంద్ర సాయుధ బలగాలు,పోలీసు బలగాలతో కలిసి కవాతు నిర్వహించినట్లు చౌడేపల్లె రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణారెడ్డి,సోమల ఎస్ఐ వెంకట నరసింహులు శుక్రవారం తెలిపారు.ఈ మేరకు వారు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి కేంద్ర బలగాలు వచ్చాయన్నారు.ప్రజల్లో నమ్మకం,ఆత్మ విశ్వాసం నింపడానికి ఎన్నికల ప్రక్రియలో అసాంఘిక కార్యకలాపాల నివారణపై ముందస్తు హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు. ఎలాంటి అపోహలు పడాల్సిన అవసరం లేదని ప్రతి ఒక్కరికీ రక్షణ కల్పించాల్సిన బాధ్యత తమపై ఉందని నిర్భయంగా ప్రజలందరూ తమ ఓటు హక్కుని వినియోగించుకోవాలని పిలుపు నిచ్చారు.సమస్యాత్మక గ్రామాల్లో ముందస్తుగా బందోబస్తు ఏర్పాటు చేస్తామని ఇందులో భాగంగా సోమల,పెద్ద ఉప్పరపల్లె, నంజంపేట, కమ్మపల్లె, నెల్లిమంద ,కందూరు గ్రామాల్లో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు.స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ మోహన్,హెచ్చీలు బాల చంద్ర,దేవరాజులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రికి ఘన స్వాగతం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి కైలాష్ చౌదరి కి బీజేపీ సీనియర్ నాయకులు గూండాల గోపినాథ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు చంద్రప్ప ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. శుక్రవారం శ్రీవారి దర్శనానంతరం తిరుపతికి చేరుకున్న కేంద్రమంత్రి కైలాష్ చౌదరికి గజమాలవేసి శాలువుతో ఘనంగా సత్కరించారు. మంత్రి మాట్లాడుతూ మరోసారి నరేంద్రమోదీని ప్రధానమంత్రిగా చేయడానికి బీజేపీ నాయకులు కార్యకర్తలు కష్టపడి పనిచేయాలన్నారు. కేంద్రం అమలు చేస్తున్న పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. బీజేపీ బిజెపి సీనియర్ నాయకులు మల్ల కుప్పం శేఖర్, జల్లి మధుసూదన్, కొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, మల్లాంపు రవి ప్రసాద్, ప్రభాకర్ నాయుడు, జగదీశ్వర్ నాయుడు ఉన్నారు.



# శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి ...కమీషనర్ అరుణ



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని క్షేత్రస్థాయిలో మరింత సమర్థవంతంగా పనిచేయాలని కమిషనర్ డా. జె అరుణ చెప్పారు. ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం స్వచ్ఛభారత్ మిషన్ అర్బన్ 2.0లో "స్వచ్ఛత మార్గదర్శక్ ప్రోగ్రాం" శిక్షణ కార్యక్రమాన్ని కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో పారిశుధ్య నిర్వహణ, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో పారిశుధ్య, పర్యావరణ కార్యదర్శుల పాత్ర ఎంతో కీలకమన్నారు. 2016 సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, జాతీయ హరిత ట్రిబ్యునల్ మార్గదర్శకాలపై పూర్తిస్థాయి అవగాహన పెంచు కోవాలన్నారు. తడి, పొడి వ్యర్థాలను వేరువేరుగా సేక రించడం, ప్లాస్టిక్ నిషేధం, ఘన వ్యర్థాల నిర్వహణ తది తర అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. పూర్తిస్థాయి అవగాహన ఉంటేనే ప్రజలకు తెలియజేసి వారిని చైతన్యవంతులు చేయగలరని చెప్పారు. శిక్షణా కార్యక్రమంలో అన్ని అంశాలపైన అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇన్చార్జి ఎంహెచ్వో చిన్నయ్య, ఏఐఐఎల్ఎస్జీ ప్రతినిధులు కేత్న అతుల్, సి.రాజేష్, శానిటరీ ఇన్స్పెక్టర్లు లోకనాథం, నరసింహ, వార్డు పర్యావరణ పారిశుధ్య కార్యదర్శులు, మేస్త్రిలు పాల్గొన్నారు.

# వెంకటగిరి నియోజవర్గం అభివృద్ధి కోసం పనిచేస్తా :కురుగొండ్ల లక్ష్మి ప్రియ



**వెంకటగిరి మేజర్ న్యూస్ ...** తిరుపతి జిల్లా వెంకటగిరి తెలుగుదేశం పార్టి ఎమ్మెల్యే అభ్యర్థి కురుగొండ్ల లక్ష్మి ప్రియ విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చినటువంటి తెలుగుదేశం పార్టి అధినేత చంద్రబాబు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మా కుటుంబానికి 4వ సారి కూడా అవకాశం కల్పించిన తెలుగుదేశం పార్టి రుణం ఎప్పటికి తీర్చుకోలేము అని తెలిపారు.యువత కూడా రాజకీయాలలోకి రావాలనే ఉద్దేశంతో టీడీపీ పార్టి అధినేత ఈ నిర్ణయం తీసుకున్నారు అని అన్నారు.మా నాన్న ఎలా పని చేసారో అంతకంటే ఎక్కువగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తాను అని అన్నారు.రైతులకి, విద్యార్థులకి అవసరమైన అన్ని సహకారాలు అందిస్తాను అని తెలిపారు.మా నాన్న,మామయ్య సహకారంతో ముందుకి వెళ్తాను అని తెలియజేసారు.వెంకటగిరి ప్రజలు రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టి కి ఓటు వేసి తనని గెలిపించాలని కోరారు.అలాగే ఈ నెల 17వ తేదీ జరిగే బహిరంగ సభకు అందరు హాజరు కావాలని కురుగొండ్ల లక్ష్మి ప్రియ కోరారు.ఈ కార్యక్రమం లో పార్టి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గున్నారు.

# ఆర్టీసీ అధికారులపై మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆగ్రహం



**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్.** గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో టిడిపి బిజెపి జనసేన పార్టీల ఉమ్మడి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ చిలకలూరిపేటలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. సభకు నియోజకవర్గంలో నుండి కార్యకర్తలు తరలి వెళ్లేందుకు ఆర్టీసీ అధికారులను బస్సులు కేటాయించమని .కోరగా ఇంతవరకు కేటాయించలేదని. వైసీపీ సిద్ధం సభకు భారీగా ఆర్టీసీ బస్సులు పంపించారని గుర్తు చేశారు. అధికారులు చట్ట ప్రకారం విధులు నిర్వహించాలని. అధికార పార్టీ ని ఒక రకంగా ప్రతిపక్ష పార్టీ ని మరో విధంగా చూడడం మంచి పద్ధతి కాదని వెల్లడించారు. గ్రూప్ వన్ పోస్టుల ఎంపికలో భారీ అవినీతి జరిగిందని ప్రజలు వాస్తవాలు అన్ని గమనిస్తున్నారని. రాబోయే ఎన్నికల్లో తగిన విధంగా బుద్ధి చెబుతారని అన్నారు. మీ సమావేశంలో నాయకులు శీలం కిరణ్ కుమార్ ,భాస్కర్ రెడ్డి,పులిమి శ్రీనివాసులు ,రహీం ,శివకుమార్,ఇజ్రాయిల్ ,రవీందర్ రెడ్డి ,నరసింహులు నాయుడు ,గాయం రమణయ్య ,సునీల్ , జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. .

# ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి-సిఐ కృష్ణారెడ్డి



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని, ఏవైనా సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని పుంగనూరు రూరల్ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం ఈమేరకు కేంద్ర బలగాలు ఆధ్వర్యంలో పట్టణంలో కవాతు నిర్వహించారు అదేవిధంగా సార్వత్రిక ఎన్నికల్లో సమస్యాత్మక గ్రామాలైన కాటిపేరి దాదేపల్లి తెల్ల నీళ్లపల్లి తదితర గ్రామాల్లోనూ కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సీఐ కృష్ణారెడ్డి కోరారు ఎలాంటి సంఘ వ్యతిరేక చర్యలకు పాల్పడరాదని అలా చేస్తే కఠినమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రతాప్ రెడ్డి, కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

# ఇళ్ల పట్టాలు పంపిణీ

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** మండలంలోని కోగిలేరు సచివాలయంలో శుక్రవారం అర్హులైన లబ్దిదారులకు సర్పంచ్ రమేష్ బాబు చేతుల మీదుగా ప్రభుత్వం నుండి మంజూరైన ఇళ్ళ పట్టాలను పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ రమేష్ బాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిరుపేదలకు ఇళ్ళ పట్టాలు ఇచ్చి పక్కా గృహాలు కూడా మంజూరు చేశారని, ఐతే ఇటీవల ప్రభుత్వం నుండి ఇళ్ళ పట్టాలు పొందిన లబ్దిదారులకు వారి వారి ఇంటి స్థలానికి సంబంధించి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉచితంగా రిజిస్ట్రేషన్లు నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా బసవరాజుకండ్రిగ సమీపంలో ఉన్న వైఎస్ జగనన్న కాలనీలో 50మంది లబ్దిదారులకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు పూర్తి చేసినట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయి ప్రభుత్వం నుండి మంజూరైన ఇళ్ళ పట్టాలను శుక్రవారం లబ్దిదారులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేశ్వర్, వీఆర్వో సుధాకర్, సచివాలయ వెల్ఫేర్ అధికారి నజీర్ భాష, నాయకులు సుబ్రమణ్యం, ప్రకాష్, మునిరాజ, వాలంటీర్ వినోద్, తదితరులు పాల్గొన్నారు.



# వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలంటూ భారీ ర్యాలీ



**సోమల, మేజర్‌న్యూస్:** మంచి చేసిన ప్రభుత్వాన్ని అదరించాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గంగాధరం రాయల్,ఎంపీపీ ఈశ్వరయ్య,జెట్పీటీసీ కుసుమా మోహన్ కోరారు.శుక్రవారం రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పీవీ మిథున్ రెడ్డిలకు మద్దతుగా మండలంలోని అన్నెమ్మగారిపల్లె,పేటూరు,పెద్ద ఉప్పరపల్లె,ఆవులపల్లె,నంజంపేట,81 చిన్న ఉప్పరపల్లె, పొదలగుంటపల్లె, ఎస్ నడింపల్లి, సోమల పంచాయతీలలోని గ్రామాలలో మా నమ్మకం నువ్వే జగన్ మేము నమ్ముతాం నిన్నే జగన్ కార్యక్రమంలో భాగంగా సర్పంచులు,ఎంపీటీసీ ల ఆధ్వర్యంలో దాదాపుగా 600 ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు.ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధిలోనికి తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందని అన్నారు.ఇచ్చిన హామీలను తుచా తప్పకుండా అమలు చేశారని మరొక్క అవకాశం జగనన్న ఇచ్చి మళ్లీ ముఖ్యమంత్రిగా రెండోసారి గెలిపించుకు ందామని పిలుపు నిచ్చారు.అనంతరం మండల కేంద్రంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు

**నేటి పర్యటన వివరాలు.....** మండల కేంద్రంలో ఉదయం 8:30 గంటలకు ప్రారంభమై ఇరికిపెంట, ఎల్లిమంద, కందూరు, కామిరె డ్డిగారిపల్లె,వల్లిగట్ల ,తమ్మినాయనిపల్లె పంచాయతీలలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అరుణ నాగేశ్వరరావు,వైస్ ఎంపీపీలు ప్రభాకర,సయ్యద్ బాషా, వైఎస్సార్ సీపీ మండల ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి,జిల్లా కార్యదర్శులు శీలం బాస్కర్,రవీంద్ర రెడ్డి,కిరణ్ కుమార్,నేతలు రమణయ్య, శ్రీరాములు, బెంగళూరు సాంబయ్య,వెంకటరమణ,ఐలా సూరి,మసూద్, గణపతి,పీఎల్ఆర్ రాజారెడ్డి, మస్తాన్ వలీ,రమణా రెడ్డి, కొదండ రాజు,జయరాం,సురేంద్ర రెడ్డి,పగడాల శివ, చిన్నారెడ్డి,పుట్టా మల్లికార్జున రెడ్డి,ఆదం షరీఫ్, రాజారెడ్డి,కొలాహరి,సోషల్ మీడియా నియోజకవర్గ కో కన్వీ నర్ షేక్ బాషా పాల్గొన్నారు.

### డిజైన్ థింకింగ్ విలువైన నైపుణ్యాలను పెంపొందించటంతో పాటు

# వృత్తి పురోగతులకు సహకరిస్తుంది



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ సి.ఎస్.ఇ ఓన్ డే సెమినార్ ఆన్ ఇంపాక్ట్ ఆఫ్‌ది డిజైన్ థింకింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ గెస్ట్ రిసోర్స్ పర్సన్ డా. ఎన్.జె.అనసూయ ప్రొఫెసర్ హెడ్ కళాశాల బెంగుళూరు, విద్యార్థులకు డిజైన్ థింకింగ్ ప్రభావం గురించి అవగాహన కలిపించారు. విద్యార్థులతో డిజైన్ థింకింగ్ గురించి వివరిస్తూ డిజైన్ థింకింగ్ విలువైన నైపుణ్యాలను పెంపొందించటం మాత్రమే కాధు వృత్తి పురో గతులకు సహకరిస్తుంది అని పేర్కొన్నారు. డిజైన్ థింకింగ్ యొక్క ప్రాముఖ్యత గురించి వివరిస్తూ విద్యార్థులను రియల్ టైమ్ ప్రాజెక్ట్స్ మరియు సవాళ్లను సృజనాత్మకతతో మరియు వినూత్నత్మకతో పరిష్కరించాలని ప్రోత్సహిం చారు. డిజైన్ థింకింగ్ యొక్క ఉపయో గాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమం కుప్పం ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం, ప్రిన్సి పల్ మరియు డా.కే లోకేష్ హేడ్ డిపార్ట్మెంట్, సి.ఎస్.ఇ సమక్షంలో సి.ఎస్.ఇ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు నిర్వహించ బడింది. ఈ కార్యక్రమంలో 120 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.



### సి కే బాబుకు ఏదైనా హని జరిగితే

# ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత

**మాజీ ఏంఎల్‌ఏసి కే బాబుకు భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేయాలని మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సి.కే.లావణ్య**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** నాలుగు దశాబ్దాల పాటు రాజకీయ ప్రస్థానంలో ఉన్న చిత్తూరు మాజీ ఎమ్మెల్యే సీకే బాబుకు భద్రత సిబ్బంది తొలగింపు పై ఆయన సతీమణి సీకే లావణ్య ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నగరం లోని స్థానిక కట్టమంచి నందు గల వారి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నాలుగు పర్యాయాలు చిత్తూరు ఎమ్మెల్యేగా ఉన్న సీకే బాబు పై తొమ్మిది సార్లు హత్యాయత్నం జరిగిందని అత్యంత భద్రత కలిగిన సందర్భంలోనే హత్యా ప్రయత్నం జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం 2 ప్లస్ 2 గన్ మాన్స్ ఉన్నారని వీరిని కూడా ప్రస్తుతం ప్రభుత్వం తొలగించడం సరికాదన్నారు. ఎన్నికల తరుణంలో జనం మధ్యలో తిరుగుతున్న సమయంలో ప్రభుత్వం భద్రత సిబ్బందిని తొలగించడం దారుణమని భద్రతా సిబ్బందిని పునరుద్ధరించాలని కోరారు. సీకే బాబుకు ఏదైనా జరిగితే ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని, భద్రత సిబ్బంది కోసం న్యాయపోరాటం చేయనున్నట్లు తెలిపారు.

## సైకో జగన్ చేతిలో ముస్లింలు పూర్తిగా నష్టపోయారు..

తప్ప ముస్లింలకు అభివృద్ధి చేయాలని ఆలోచన ఆయనకు లేదన్నారు బిజెపితో టిడిపి పొత్తు పెట్టుకోవడం కేవలం రాష్ట్ర ప్రయోజనాల కోసం భావి తరాల భవిష్యత్తు కోసం గతంలో బిజెపితో పొత్తు ఉన్నా కూడా ముస్లింల గురించి ఆలోచించి వారికి సంక్షేమ పథకాలు అందించింది నారా చంద్రబాబునాయుడు గారు ఒక్కరే అని తెలిపారు జగన్ రెడ్డి బిజెపితో మద్దతు ఉన్నా కూడా ముస్లింలను ఏ రోజు కూడా పట్టించుకోలేదన్నారు. నియోజకవర్గాలలో హత్యలు జరిగినా అక్రమ కేసులు పెట్టిన వారి ఆస్తులు వైసీపీ నాయకులు కబ్జా చేసిన ఏ రోజు కూడా జగన్ రెడ్డి నోరు మెదపలేదన్నారు. జగన్ రెడ్డి తన ఖజానా నింపుకునే దానికి పని చేశారే గాని ప్రజల గురించి ఏ రోజు ఆలోచన చేయలేదన్నారు.వైసిపి నాయకులు కాదు వారు ఒక గుండాలుగా వ్యవహరించి పేద ప్రజల రక్తాన్ని పీల్చుకొని తాగారన్నారు.ఈ కార్యక్రమములో క్లస్టర్ ఇంచార్జి రఫీక్ 12వ వార్డ్ అధ్యక్షుడు ఇర్ఫాన్ మతీన్ రవి ఇమ్రాన్ షబ్బీర్ అలీ బాదూష అజీమ్ ఘోస్ అస్లాం అంజాద్ ఫరూక ఐస్సాని సలాం, రాళ్లభద్దురు కాలీం మంజు క్లస్టర్ ఇంచార్జ్ సత్యేంద్ర, యూనిట్ ఇంచార్జ్ అప్పు సతీష్ షాలు తదితరులు పాల్గొన్నారు.



### పేదలకు ఇంటి స్థలాలు, ఇండ్లు ఇవ్వకపోతే

# ప్రభుత్వ భూములు ఆక్రమిస్తాం

**సిపిఐ (యంయల్) బరేషన్ హెచ్చరిక**




**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:** పేదలకు ఇంటి స్థలాలు లేదా ఇండ్లు మంజూరు చేయకుంటే తక్షణం ప్రభుత్వ భూములను ఆక్రమిస్తామని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి పి.సత్తార్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం ఈ మేరకు ఇంటి స్థలాలు, ఇండ్లు వెంటనే మంజూరు చేయాలని కోరుతూ పేద మహిళలు సిపిఐ యంయల్ లిబరేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తిరుపతి కలెక్టర్ కార్యాలయం వద్ద బైటాయించి ధర్నా నిర్వహించారు.కలెక్టర్ వచ్చి హామీ ఇవ్వాలని ,లేకుంటే ధర్నా విరమించేది లేదనీ పట్టుబట్టారు. ధర్నానుద్దేశించి సిపిఐ యం యల్ లిబరేషన్ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి పి.సత్తార్ మాట్లాడుతూ ఇప్పటికి ఎన్నోసార్లు కలెక్టర్‌ని, అధికారులను,యం ఎల్ఎ గారిని కలసి విన్నవించినా పట్టించుకున్న పాపానపోలేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి ఇంటి స్థలాలు, ఇండ్లు పేద మహిళలకు మంజూరు చేయాలని,లేకుంటే కలెక్టర్ కార్యాలయం వీడేది లేదని హెచ్చరించారు. సిపిఐ యంయల్ లిబరేషన్ తిరుపతి సిటీ కార్యదర్శి బి.బాలకృష్ణ మాట్లాడుతూ పేద మహిళల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, ఇది సహించరానిదని అన్నారు. కలెక్టర్ వెంటనే స్పందించాలనీ, మహిళలకు హామీ ఇచ్చి, వారికి ఇండ్లు ,ఇంటి స్థలాలు ఇవ్వాలని, లేకుంటే ప్రభుత్వ భూములు ఆక్రమించి సిపిఐ యంయల్ లిబరేషన్ ఆధ్వర్యంలో అర్హులైన మహిళలకు పంచుతామని హెచ్చరించారు. తదనంతరం కలెక్టర్ ధర్నా వద్దకు వచ్చి మహిళలతో మాట్లాడి, అర్హులైన మహిళలకు తప్పకుండా ఇంటి స్థలాలు,ఇండ్లు మంజూరు చేస్తానని ధర్నాను విరమింపజేశారు.ఈ కార్యక్రమంలో ఐప్వా జిల్లా కన్వీనర్ బి.సుజాత, ఆలిండియా ప్రోగ్రెసివ్ ఉమెన్స్ అసోసియేషన్ (ఐప్వా) నాయకులు లక్ష్మి, మలార్, రేవతి, భాగ్యలక్ష్మి. లావణ్య, మౌనిక, హిమగిరి, రాజి,వెంకటలక్ష్మి, సువర్ణ, ప్రశాంతి, పార్టీ కార్యకర్తలు రామయ్య,రెడ్డెప్ప రెడ్డి,రమణ, షేక్ మున్నా తదితరులు పాల్గొన్నారు.రి

### ఎన్నికల నియమావళి అమలుపై అవగాహన

**కోట, మేజర్‌న్యూస్**

ఎన్నికలు సమీపించిన వేళ నిర్వహణకు అధికార యం త్రాంగం అన్ని విధాల సమాయత్తం కావాలని తహసిల్దార్ నాగరాజారావు, ఎంపీడీవో శంకరయ్యలు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ టీం (ఎం సి సి)లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయడానికి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ టీమ్ లు ప్రణాళిక బద్ధంగా విధులు నిర్వహించవలసి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు,వీఆర్వోలు, పంచాయితీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

### పి.ఇ.ఎస్ ఆసుపత్రి

# అరుదైన ప్లాస్టిక్ సర్జరీ శస్త్ర చికిత్స

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:**

స్థానిక పి ఈ ఎస్ ఆసుపత్రిలో ఈనెల మూడవ తేదీ ఆదివారం నాడు ఆస్పత్రి వైద్యులు అరుదైన శాస్త్ర చికిత్స నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు గాయపడి కుడికాలు పాదం ఛిద్రమైన స్థితితో కుప్పం పి ఇ ఎస్ ఆసుపత్రి అత్యవసర పరిస్థితుల్లో రాజస్థాన్‌కు చెందిన గిగారమ్ (25) అనే రావడం జరిగిందని. ఇతను తమిళనాడు రాష్ట్రం వెలగల నత్తం దగ్గర గల గ్రానైట్ ఫ్యాక్టరీ నందు పనిచేస్తున్నట్లు తెలియజేసారు. ప్రమాదవశాస్తు గ్రానైట్ కట్టర్ ఇతని యొక్క కాలుపై పడటంతో కుడికాలు పాదం పూర్తిగా ఛిద్రమైనట్లు తెలియజేసారు. అత్యవసర విభాగమునందు ఇతనిని పరిశీలించిన వైద్యులు ఇతనికి పాదం నందు ఎముకలు, కండరాలు, నరములు పూర్తిగా దెబ్బతిన్నట్లు గుర్తించి సహాయకులకు ప్లాస్టిక్ సర్జరీ అవసరమని తెలియజేసి ఆసుపత్రి నందలి ప్లాస్టిక్ సర్జరీ వైద్యులు తెలియజేసారు . ప్లాస్టిక్ సర్జరీ వైద్యులు డా. ప్రమోద్ గాయాన్ని పూర్తిగా పరిశీలించి ప్రాధమికంగా కుట్లు వేసి రక్త స్రావాన్ని నిలుపుదల చేసినట్లు అయిన ఇతనికి ప్లాఫ్ రికంస్ట్రక్షన్ అవసరమని మరియు ప్రతి రోజు వైద్యుల పర్యవేక్షణలో డ్రస్సింగ్ అవసరమని గుర్తించి అతనియొక్క బంధువులకు తెలియజేసి ప్లాస్టిక్ సర్జరీ విభాగమునందు అడ్మిట్ చేసినట్లు ఇందుకు సంబంధించి వ్యాసుకులర్ సర్జరీ కూడా అవసరముండటంతో బెంగళూరు నుండి వైద్యులను రప్పించినట్లు తెలియజేసారు .ఈ యొక్క శస్త్ర చికిత్సను మెడికల్ సూపరింటెండెంట్ డా.సుబ్రమణ్య , మార్గదర్శకాలతో ప్లాస్టిక్ సర్జరీ వైద్యులు డా.ప్రమోద్, వ్యాసుకులర్ సర్జరీ వైద్యులు డా. హరిణి బృందంచే మూడవ వ తేదీన సుమారు 8 గంటల సేపు శస్త్ర చికిత్స నిర్వహించి నట్లు ఇందుకు రోగి యొక్క ఎడమకాలి నుండి కండరాలను సేవరించి కుడికాలు పాదం పూర్తి ఆకారాన్ని నిర్మించినట్లు తెలియజేసారు. ప్రస్తుతం ఈ యొక్క వ్యక్తి పూర్తి ఆరోగ్యస్థితిలో ఉన్నట్లు తెలియజేసారు ఇలాంటి అరుదైన శస్త్ర చికిత్సను పి. ఈ.ఎస్ ఆసుపత్రి నందు నిర్వహించడం తమకు గర్వకారణమని, ఈ విధమైన శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్న ప్లాస్టిక్ సర్జరీ వైద్యులను పి. ఈ .ఎస్ యాజమాన్యం అభినందించినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డా . సుబ్రమణ్య ఎన్. కే తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ సర్జరీ వైద్యులు డా . ప్రమోద్, డా . హరిణి మరియు వైద్య బృందం పాల్గొన్నారు.

# పేదల సొంతింటికల నెరవేర్చిన ఘనత జగనన్నదే



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రజా సంక్షేమ సారధిగా, పేదల సొంత ఇంటి కల నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దక్కుతుందని మేయర్ డాక్టర్ శిరీష స్పష్టం చేశారు. 27 డివిజన్ పరిధిలోని వార్డు సచివాలయంలో శుక్రవారం ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ పట్టాల ఓను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేయర్ డాక్టర్ శిరీష హాజరై లబ్ధిదారులకు ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ జగనన్న పేదల పక్షపాతి అని, పేదల సొంతింటి కల నెరవేర్చిన ఘనత జగనన్నకే దక్కుతుందని తెలియజేశారు. ఒక్క తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని 26 వేలమంది లబ్ధిదారులకు అందజేశామన్నారు. అలాగే 27 డివిజన్ పరిధిలో 202 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాల అందజేశామని తెలిపారు. జగనన్న లేఅవుట్ లో ఇంటి పట్టాలు పొందిన లబ్ధిదారులకు రూపాయి ఖర్చు లేకుండా రిజిస్ట్రేషన్ చేసి సర్వహక్కులు కల్పించామని తెలియజేశారు గతంలో ఏ ప్రభుత్వం హయాంలో అందించిన ఇంటి స్థలాలకు లబ్ధిదారులకు పేరున రిజిస్ట్రేషన్ చేసిన దాఖలాలు లేవని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సంక్షేమ సారధి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, అలాగే తిరుపతిని పటణాలకు దీటుగా అభివృద్ధి చేస్తున్న భూమన అభినయ్ ను భారీ మెజార్టీతో గెలిపించి జగనన్నకు కానుక ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎసఆర్సిపి నాయకులు తులసి యాదవ్, భరణి యాదవ్, చింతా రమేష్, గీత యాదవ్, మునిశేఖర్, గజేంద్ర, నాగేశ్వరరావు, సచివాలయం సిబ్బంది గోపాలకృష్ణ, పల్లవి, ఉషారాణి, రేవతి, నిరంజన్, గాయత్రి, రెడ్డి శేఖర్ పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు అందిపుచ్చుకోవాలి!

## ఐఎఫ్టియు చిత్తూరు జిల్లా అధ్యక్షురాలు వి ఆర్ జ్యోతి



**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:** దేశ జనాభాలో సగభాగంగా ఉన్న మహిళలు అన్ని రంగాల్లో అవకాశాలను అందిపుచ్చుకోవాలని అలాగే సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేయాలని ఐఎఫ్టీయు చిత్తూరు జిల్లా అధ్యక్షురాలు విఆర్. జ్యోతి పిలుపునిచ్చారు. శుక్రవారం తిరుపతిలోని ఐఎఫ్టియు కార్యాలయంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవాన్ని ఎపి ఆశ వర్కర్స్ ఫెడరేషన్ తిరుపతి అధ్యక్షురాలు పి.రాణి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకురాలు అన్నపూర్ణమ్మ పిఓడబ్ల్యు పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో విఆర్ జ్యోతి మాట్లాడుతూ మహిళలు ఇటు కుటుంబం లోనూ అటు సమాజం లోనూ అసమానతలకు గురవు తున్నారని వివరించారు. కడుపులో ఆడబిడ్డ ఉందని తెలిస్తే అబార్షన్లు చేయించే పరిస్థితి ఉందన్నారు. ఆడ బిడ్డను ఒక రకంగా మగ బిడ్డను మరో రకంగా పెంచడం, చదివించడం, ఉన్నత అవ కా శాలు కల్పించడం జరుగుతోందన్నారు. ఈ పరిస్థితుల్లో మహిళల అభ్యున్నతి వెనకడుగు పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు పనిచేసే చోట లైంగిక వేధింపులకు, పాఠశాలలు, కళాశా లలో సైతం వేధింపులను భరించాల్సిన పరిస్థితి కనిపిస్తోందన్నారు. ఈ నేపథ్యంలో మహిళలు ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలని, సమాజంలో సగభాగంగా ఉన్న మహి ళలు ఆర్థిక రాజకీయ సమానత్వం కోసం పోరాటాలు చేయాల్సింది అన్నారు. ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు రాయపనేని హరికృష్ణ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భేటీ పడావో బేటి బచావో నినాదంతో ప్రజలను మభ్య పెట్టడానికి ప్రయత్నిస్తోందని తెలిపారు. సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలు నేడు దుర్భర జీవితాలను అనుభవిస్తున్నారని వివరించారు. ముఖ్యంగా కనీస వేతనాలు లేకుండా, సమాన పనికి సమాన వేతనం అందకుండా వెట్టి చాకిరీ చేస్తున్నారని తెలియజేశారు. మహిళలకు పురుషులతో సమాన అవకాశాలు, సమాన వేతనాలు, రాజకీయ ప్రాధాన్యత ఉండడం లేదన్నారు. దీనిని అదగమించాలంటే ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని చెప్పారు. మూఢనమ్మకాలకు బలైపోకుండా విద్యావంతులు కావాలన్నారు. మగపిల్లలతో సమానంగా ఆడపిల్లలను కూడా పెంచి వారి ఉన్నతికి సమాన అవకాశాలు కల్పించాల న్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం కాకుండా 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు రామిశెట్టి వెంకయ్య, గౌరవాధ్యక్షులు పి.వెంకటరత్నం, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షురాలు జి.భారతి, తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సుబ్రహ్మణ్యం, అంగన్వాడి నాయకురాలు శోభ, పిఓడబ్ల్యు నాయకురాలు ఉష, ఆటో వర్కర్స్ తదితరులు పాల్గొ న్నారు.

## పేదల సొంతింటి కల నెరవేర్చున సీఎం



**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్,** పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చిన ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అభినందనలు తెలుపుకుంటున్నామని గూడూరు జడ్పిటిసి వూటుకూరు యామిని అన్నారు. గురువారం గూడూరు మండల పరిధిలోని నెల్లటూరు గ్రామంలో అర్హులైన లబ్ధదారులకు ఇంటి పట్టాలు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జడ్పిటిసి యామిని చేతుల మీదుగా ఇంటి పట్టాలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్య, వైద్యం, సొంతిల్లు ముఖ్య ధ్యేయంగా జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు అండగా నిలిచారన్నారు. ఇన్ని ఏళ్లలో ఏ ముఖ్యమంత్రి చేయనన్ని అభివృద్ధి, సంక్షేమ లు చేయడంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ముందుకు తీసుకువెళుతు జగన్మోహన్ రెడ్డి చరిత్ర గడించారన్నారు. రానున్న ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి చేసిన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఆయనను గెలిపించుకోవడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## 18 నుంచే ఒంటిపూట బడులు

**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్.** మార్చి నెలలోనే ఎండల తీవ్రత పెరిగింది. తెలుగు రాష్ట్రాల్లో రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. దీంతో స్కూల్ పిల్లలు ఇబ్బంది ఎదకుండా ఒంటిపూట బడులు నిర్వహించాలని ప్రభుత్వాలు నిర్ణయించాయి. ఏపీలో మార్చి 18 ఒంటి పూట బడులు నిర్వహించనున్నారని తెలుస్తుంది. ఏపీలో వేసవి తీవ్రత కనిపిస్తోంది..పలు జిల్లాల్లో ఎండలు మండిపోతున్నాయి. ఈ క్రమంలో ఒంటిపూట బడులపై దాదాపు క్లారిటీ వచ్చేసింది. ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్నాయి. ఏటా మార్చి 15 నుంచే ఒంటిపూట బడులు ప్రారంభిస్తుంటే, ఈ ఏడాది మూడు రోజులు ఆలస్యంగా పెట్టాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. అయితే అధికారికంగా ఈ విషయాన్ని పాఠశాల విద్యాశాఖ ప్రకటించ లేదు. ఉపాధ్యాయ సంఘాల వాట్సాప్ గ్రూపుల్లో సమాచారాన్ని షేర్ చేశారు. మార్చి 18 నుంచే ఏపీలో పదో తంగతి పబ్లిక్‌పరీక్షలుప్రారంభంకానున్నాయి పదో తరగతి పరీక్షలు జరిగే బడుల్లో మధ్యాహ్నం నుంచి తరగతులు నిర్వహించాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది.

మరోవైపు ఏపీలో ఎండల తీవ్రత పెరిగింది. పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల కంటే ఎక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మధ్యాహ్నం సమయంలో ఇంటి నుంచి బయటకు రావాలంటే భయపడాల్సి వస్తోంది. కొన్ని జిల్లాల్లో రికార్డు స్థాయిలో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. నంద్యాలలో ఏకంగా 41.5 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. గత రెండు, మూడు రోజులుగా 40 డిగ్రీల లోపు గరిష్ట ఉష్ణోగ్రత నమోదుతూనే ఉన్నాయి. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు ఇంకా పెరిగే అవకాశం ఉందంటున్నారు. ఎండలు రికార్డు స్థాయిలోనమోదవుతుండటంతో.. తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు..



## దొరవారిసత్రంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**దొరవారిసత్రం మేజర్ న్యూస్:-** దొరవారిసత్రం మండల పరిషత్ కార్యాలయం ఆవరణము నందు. ఈనెల 17వ తేదీ అనగా ఆదివారం నాడు, ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు, మెగా ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తు న్నట్లుగా శుక్రవారం సూళ్లూరుపేటకు చెందిన రోటరీ క్లబ్ వారిచే మండలంలోని ప్రతి గ్రామానికి మొబైల్ ప్రచారాన్ని ఆటో ద్వారా నిర్వహించడం జరిగినది. ఈ శిబిరాన్ని రోటరీ క్లబ్ వారి సహకారంతో, శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి. తిరుపతి (అరవింద్ హాస్పిటల్. మధురై వారి శాఖ) డిబిసిఎస్, వారి సహకారంతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ప్రఖ్యాత కంటి వైద్య నిపుణులచే కంటి పరీక్షలు చేయుట. దగ్గర చూపు, దూరపు చూపు, కంటి పొర కంటి శుక్లము సమస్యలు ఉచితంగా పరిశీలించెదరు. కంటి పొర, కంటి శుక్లము ఉన్న యెడల ఉచిత ప్రయాణం భోజనము, వసతి సౌకర్యాలతో పాటు ఉచితంగా కంటి ఆపరేషన్ తిరుపతి అరవింద్ కంటి ఆస్పత్రిలో వెనువెంటనే ఏర్పాటు చేసెదరు. వైద్య పరీక్షలు అనంతరం కళ్ళ అద్దములు అవసరము ఉన్నవారికి రాయితీపై శిబిరము వద్దనే ఇచ్చెదరు. కంటి వైద్య పరీక్షలు చేయించుకునేవారు ఖచ్చితముగా వారి ఆధార్ కార్డు మరియు వారి యొక్క ఫోన్ నెంబరు తప్పనిసరిగా తీసుకొని రావలెను. కంటి శుక్లము శాస్త్రి చికిత్స నిమిత్తము ఆసుపత్రికి వచ్చేవారు రెండు రోజులకు సరిపడు అదనపు దుస్తులు వాటితో పాటు ఇతర అవసరమైన వాటిని తెచ్చుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ క్యాంప్ నిర్వహిస్తున్న సూళ్లూరుపేట రోటరీ క్లబ్ మరియు వైద్య శిబిరం కార్యదర్శి, యం.వినయ్ కుమార్, ఫోన్ నెంబర్ 9866024236, క్యాంప్ చైర్మన్ ఎ.సురేష్, ఫోన్ నెంబర్ 9346600068, అధ్యక్షులుఏ.దశరథరెడ్డి ఫోన్ నెంబర్ 9493124679, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు.



## వైఎస్ఆర్సిపి ముఖ్య నేతలతో ఎం ఆర్ సి రెడ్డి సమీక్ష సమావేశం



**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్.** పట్టణంలోని సనత్ నగర్ లో ఎమ్మెల్సీ నివాసంలో వైకాపా ముఖ్య నేతలతో పార్టీ నియోజక వర్గ పరిశీలకులు ఎం.ఆర్.సి రెడ్డి సమావేశమ య్యారు. ప్రధానంగా త్వరలో జరగబోవు ఎన్నికలపై ఆయన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్, స్వచ్ఛఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ, పార్టీ సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, నాయకులు చేవూరి విజయమోహన్ రెడ్డి, కోడూరు మీరారెడ్డి, నాశిన నాగులు తదితరులతో చర్చించారు. వచ్చే ఎన్నికల్లో నియోజక వర్గం నుండి అభ్యర్థి భారీ మెజారిటీతో గెలవాలని, అందుకు అందరూ కలిసి పనిచేయాలన్నారు. ఇప్పటి నుండే ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలన్నారు. రాబోయేది కూడా వైకాపా ప్రభుత్వమేనన్నారు పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించిన జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ గెలిపించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇంటింటికి వైకాపా పథకాలు తీసుకెళ్ళిప్రజలతోమమేకమవ్వాలని కోరారు. గూడూరు నియోజక వర్గంనుండి మురళీని అధిక మెజారిటీతో గెలిపించుకోవాలని పరిశీలకులు ఎం.ఆర్.సి రెడ్డి వివరించారు. స్థానిక పరిస్థితులపై కూడా మురళి, దేవసేనమ్మ, గోపాల్ రెడ్డి తదితరులు విశదీకరించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు బోమిడిశ్రీనివాసులు, బత్తినివిజయ కుమార్, మల్లు విజిల్ రెడ్డి, మహేంద్రరెడ్డి, కోదండరామయ్య, జమళ్ళ వాసు, సురేష్ రెడ్డి, నారాయణ రెడ్డి, పూర్ణ చంద్ర, అశోక్ రెడ్డి, ముని, సాయి, హాషిం, అజీజ్ ఖాన్, గ్రామీణ మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ దాహార్తి తీర్చేందుకు శాశ్వత చర్యలు-నియోజకవర్గ ఇన్చార్జ్



**గూడూరు, మేజర్ న్యూస్...** పట్టణ పరిధిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు శాశ్వత ప్రాతిపదికన చర్యలు తీసుకుంటామని నియోజకవర్గ ఇన్చార్జ్ మేరుగ మురళీధర్ పేర్కొన్నారు. గూడూరు పట్టణ సమీపంలో ఏర్పాటై ఉన్న విందూరు వాటర్ వర్క్స్ ను శుక్రవారం వైఎస్ఆర్సీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ మేరిగ మురళీధర్, స్వచ్ఛఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ, పార్టీ సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్ రెడ్డి తదితరులు పరిశీలించారు. వాటర్ వర్క్స్ లో పలు బోర్లు పనిచేయక పోవడాన్ని వారు గుర్తించారు. పట్టణ ప్రజలకు రెండు పూటలా తాగు నీటిని సరఫరా చేయాలంటే అన్నీ బోర్లు పనిచేసేలా చొరవ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్తించారు. దీనిపై అక్కడే అధికారులతో సమావేశమై చర్చించారు. అనంతరం వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ మేరిగ మురళీధర్ మాట్లాడుతూ పట్టణంలో నీటి ఇబ్బందులు లేకుండా ఉండేలా శాశ్వత చర్యలు తీసుకుంటున్నామన్నారు. వాటర్ వర్క్స్ లో పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టి పనులు పూర్తి చేసి రెండు పూటలా నీరు సరఫరా చేస్తామని ఆయన వివరించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ మాట్లాడుతూ కండలేరు నీరు రాకపోతే తరచూ పట్టణ వాసులకు నీటి కష్టాలు తప్పడం లేదన్నారు. విందూరు వాటర్ వర్క్స్ లో బోర్లు మరమ్మత్తులు చేస్తే ఇబ్బందులుండవని తెలిపారు. పట్టణ ప్రజలకు అన్నీ మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు రెండు పూటలా నీరు అందించేందుకు మురళీ చొరవ తీసుకుంటున్నారని ఆమె వివరించారు. కమిషనర్ వెంకటేశ్వర్లు, పార్టీ నా యకులు కోడూరు మీరారెడ్డి, చేవూరి విజయమోహన్ రెడ్డి, మల్లు విజయకుమార్ రెడ్డి, బోమిడి శ్రీనివాసులు, నాగులు, గోపాల్ యాదవ్, కోదండ రామయ్య, తాళ్ళూరు శ్రీనివాసులు, సురేష్ రెడ్డి, మురళి, ముని, సాయి, సుభాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థి నానిని సత్కరించిన నాయకులు



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నాని నియోజక వర్గంలోని ముఖ్య నాయకులు కలిసి వారిని ఘనంగా సత్కరించి తనను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించాలని తన గెలుపుకు సహకరించాలని అభ్యర్థించారు. ముందుగా ఎమ్మెల్యే టికెట్ ఆశించిన తిరుపతి రూరల్ మండలం పుదిపట్ల గ్రామపంచాయతీ సర్పంచ్ బడి సుధా యాదవ్ ను కలిసి సత్కరించారు. అలాగే పెరుమాళ్ళపల్లి గ్రామానికి చెందిన డాలర్స్ గ్రూప్ అధినేత దివాకర్ రెడ్డిని కలిసి సన్మానించారు. అలాగే చంద్రగిరి నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ పురుషోత్తం నాయుడును, జనసేన పార్టీ ఇంచార్జ్ దేవర్ల మనోహర్ ను కలిసి సత్కరించారు. తెలుగుదేశం పార్టీకి చెందిన ముఖ్య నాయకులు మాజీ తిరుపతి టౌన్ బ్యాంక్ చైర్మన్ పులిగోరు మురళీకృష్ణారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మబ్బు దేవ నారాయణ రెడ్డి, సీనియర్ నాయకుడు తిరుచానూరు మాజీ సర్పంచ్ రాజన్ ఇతర ముఖ్య నాయకులను కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అందరితో తనకు తెలుగుదేశం పార్టీ అవకాశం కల్పించిందని మీ అందరి సహకారంతో ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాంప్రదాయ రాహుకాల అభిషేకము నకు విశేష స్పందన



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** సాంప్రదాయ బద్ధంగా వస్తున్న రాహుకాల అభిషేకమును శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మకు శుక్రవారం నిర్వహించారు. ఉదయాన్నే ఆలయ వేద పండితులు అర్చకులు ఆధ్వర్యంలో గంగమ్మ కు విశేషాలు అభిషేకము అలంకరణ రావించారు అనంతరం లావు కాలు సమయంలో దంపతుల సమక్షం నందు వివిధ కార్యక్రమాలు నిర్వహించి అభిషేకము అలంకరణ నిర్వహించారు ఈ సందర్భంగా బోయకొండకు వచ్చిన భక్తులకు శుక్రవారం ఉచిత అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఆలయ చైర్మన్ నాగరాజు రెడ్డి ఈవో చంద్రమౌళి ధర్మకర్తల మండలి సభ్యులు ఆ అర్చక అధికార సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.

## 19న ముగియనున్న ఏపీ రీసెట్ దరఖాస్తు గడువు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**
ఈనెల 19వ తేదీ ఏపీ రీసెట్-2023 దరఖాస్తుల గడువు ముగియనుందని కన్వీనర్ ప్రొఫెసర్ దేవప్రసాద్ రాజు ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న పీహెచ్డీ సీట్ల భర్తీ కోసం చేపట్టిన ఏపీ రీసెట్-2023ను నిర్వహిసున్నామని, ఆసక్తి గల అభ్యర్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# గ్రామాలలో ఆధ్యాత్మిక భావనలు కల్పించడమే లక్ష్యం

### ఆలయాలు, చర్చిలకు, మసీదులకు మైక్ సెట్‌ల వితరణ చేసిన చెవిరెడ్డి లక్ష్మి



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** పల్లెల్లో భక్తి పాటలు వినిపించి ఆధ్యాత్మిక వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఆలయాలకు మైక్ సెట్ లను అందజేస్తున్నట్టు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి స్పష్టం చేశారు. చంద్రగిరి మండలం పనపాకం, కల్ రోడ్డుపల్లి, ఎం.కొంగరవారిపల్లి, ఐతేపల్లి, అగరాల, చంద్రగిరి పంచాయతీ గ్రామాలలోని పలు ఆలయాలకు, చర్చిలకు, మసీదులకు మైక్ సెట్ లను ఆయా ఆలయ కమిటీలకు అందజేశారు. చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పంపిన మైక్ సెట్ లను ఆయా ఆలయాలకు అందించారు. ఆలయాలకు, చర్చిలకు, మసీదులకు మైక్ సెట్ అందజేయడం నిజంగా సంతోషించ దగ్గ విషయమని, మోహిత్ రెడ్డి విజయానికి దేవతులు, అల్లా, ఏస్తు అందరి ఆశీస్సులు అందుతాయని ఆలయ ధర్మకర్తలు, కమిటీ సభ్యులు నిండు మనస్సుతో దీవెనలు అందించారు. చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని ప్రముఖ ఆలయాలకు మైక్ సెట్స్ వితరణ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, జడ్పిటిసి యుగంధర్ రెడ్డిలతో పాటు సర్పంచ్ లు, ఎంపీటీసీలు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తే ఉన్నత స్థాయికి ఎదగవచ్చు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే ఉన్నత స్థాయికి ఎదగవచ్చని చిత్తూరు జిల్లా పరీక్ష విభాగ కార్యదర్శి హేమారెడ్డి అన్నారు. మండలం డిఎం పురం పంచాయతీలో ఉన్న డి యంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు సరస్వతి పూజ మరియు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రధానోపాధ్యాయులు కేశవులు అధ్యక్షత నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ రానున్న పదో తరగతి పరీక్షల్లో కష్టపడి చదివి పాఠశాలకు గ్రామానికి మండలానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. అనంతరం క్రీడలు పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గతంలో పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ర్యాంకు సాధించిన వారికి నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరస్వతి హారతి, సుబ్రమణ్యం, చిన్నయ్య శెట్టి, రంజిత్ కుమార్ ఢిల్లీ బాబు తిరుమలరాజు మాలతి రాములు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విజయమ్మ గెలవాలి సూళ్లురుపేట వెలగాలి

**- తల్వాయిపాడు,పెన్నేపల్లి, కానూరులో ప్రచార కార్యక్రమం...- ముఖ్యఅతిధులుగా పాల్గొన్న నియోజకవర్గ బాధ్యుడు నెలవల**
**- ప్రతి గ్రామంలో అపూర్వ స్వాగతం పలికిన తెలుగు తమ్ముళ్లు - టీడీపి తీర్ధం పుచ్చుకున్న తల్వాయిపాడు యువత**



పెళ్లకూరు, మేజర్‌న్యూస్:సూళ్లూరుపేట నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి నెలవల విజయ్ శ్రీ ని గెలిపించుకొని సూళ్లురుపేట నియోజకవర్గం అభివృద్ధి బాటలో వెలిగించుకోవడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేసున్నారు.మండలంలోని తల్వాయిపాడు,పెన్నేపల్లి, కానూరు పంచాయతీ నందు టీడీపి బీజేపీ జనసేన ఉమ్మడి అభ్యర్థి నెలవల విజయ్ శ్రీ ప్రచార కార్యక్రమం తల్వాయిపాడు నందు గంగభత్తిన శ్రీనివాసులు ఆధ్వర్యంలో, పెన్నేపల్లి నందు గాలి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో,కానూరు నందు ఏంంల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఎమ్మెల్యే అభ్యర్థి నెలవల విజయ్ శ్రీ ప్రతి గడపకు వెళ్లి కరపత్రాలు పంపిణి చేసి సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తిపై ముద్రించి నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ సందర్భంగా నియోజకవర్గ టీడీపి ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఏపీపిఎస్సి ఉద్యోగాలను ప్రభుత్వం అమ్ముకుంటుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ని అధికారంలోకి తీసుకొని వస్తే ప్రజల సమస్యలను మా సమస్యగా భావించి ప్రతి ఒక్కరికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం తల్వాయిపాడు యువతని పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య,నాయుడుపేట రఫీ ,శిరసనంభేటీ విజయ్ భాస్కర్ రెడ్డి,గూడూరు ప్రభావతమ్మ గూడూరు సుధీర్ రెడ్డి, అవదానం సుధీర్,నాయకులు దామెర ప్రసాద్ నాయుడు, గోపాల్ రెడ్డి,పేరం మధు నాయుడు,కిలారి గోపి, ఏడుకొండలు, నూతలపాటి ప్రసాద్ నాయుడు, హరి నాయుడు, బెన్నీ, తాళ్ల యుగంధర్ గౌడ్, పునబాక పోలయ్య,ఏంపల్లి వెంకటేశ్వర్లు ,పసుపులేటి రవి, ఉదయ్, నియోజకవర్గ ఐ టీడీపి అధ్యక్షులు గోపాల్ కృష్ణ మండల ఐ టీడీపి అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోకు మోహన్ మురళి సన్మానంద

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం గతంలో పనిచేసిన మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా మోహన్ మురళి బదిలీపై ఎస్ఆర్ పురం మండలం ఎంపీడీవోగా పదవి బాధలు చేపట్టడంతో, మండలంలో పనిచేసిన ఉపాధి హామీ సిబ్బంది మోహన్ మురళిని ఘనంగా సన్మానించారు. ప్రస్తుతం ఎంపీడీవో అని కూడా సన్మానించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఇతను చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



## పేదలకు మెరుగైన వైద్య సేవలు



**సోమల, మేజర్‌న్యూస్:** పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికే ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను నిర్వహిస్తోందని సర్పంచ్ శీలం సిద్దులమ్మ అన్నారు.శుక్రవారం మండలంలోని 81 చిన్న ఉప్పరపల్లె పంచాయతీ శీలంవారిపల్లె ప్రాథమిక పాఠశాలలో రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారులు 263 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ముగ్గురిని మెరుగైన చికిత్స కోరకు రెఫర్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ జయసింహ సోమేశ్వర రెడ్డి,పుష్పకుమారి,ప్రదీప్ కుమార్ రెడ్డి, ఆత్మాలజీ పెంచులయ్య,పంచాయతీ కార్యదర్శి జైశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులు ప్రారంభం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదురు కుప్పం గ్రామానికి రోడ్డు లేకపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతుండేవారు. దీనిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి చొరవతో సుమారు 40 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేపించడంతో శుక్రవారం పనులు ప్రారంభమయ్యాయి. వెదురు కుప్పం ఎంపిటీసీ రాధిక పురంధర్ రెడ్డి ఆధ్వర్యంలో పనులను ప్రారంభించారు. గ్రామానికి రోడ్డు పనులు ప్రారంభం కావడంతో గ్రామస్తులు అభినందిస్తున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిరంజీవి రెడ్డి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి బట్టి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ అధికారులు రేషన్ బియ్యం పట్టివేత

దొరవారిసత్రం మేజర్ న్యూస్:-అక్రమ రవాణా సాగుతున్న పిడిఎస్ రేషన్ బియ్యం ను అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని తిరుపతి విజిలెన్స్ అధికారులు, సివిల్ సప్లై సిబ్బంది కలిసి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకోవడం జరిగింది. వివరాల మేరకు దొరవారిసత్రం మండల పరిధిలోని తుంగమడుగు గ్రామ సమీపము వద్ద బొలెరో పికప్ వాహనంలో 72 బస్తాలు, అనగా3520, కేజీల బియ్యం ను శుక్రవారం విజిలెన్స్ అధికారులు స్వాధీనపరచుకున్నారు. వాహనం తో పాటు వాహనం డ్రైవర్ మురళి పై కేసు నమోదు చేసి స్థానిక పోలీసులకు అప్పగించారు పిడిఎస్ బియ్యాన్ని సూళ్లూరుపేట ఎం ఎల్ ఎస్ పాయింట్ నందు అప్పగించి రసీదు పొందినట్లు తెలియపరిచారు. ఈ దాడుల్లో విజిలెన్స్ ఎస్ఐ ఎం రామకృష్ణ నాయక్, సీనియర్ అసిస్టెంట్ కే ఎల్ వి సుబ్రహ్మణ్యం, సివిల్ సప్లై డిటి ఓబయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు, రాహుకాలం పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సోమనాథ్, ప్రధాన కార్యదర్శి హరిబాబు, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మెజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ పుష్కరిణి కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో కృత్తిక సందర్భంగా ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# మాక్ పోల్ చేయకుండా పోలింగ్ ప్రారంభించరాదు

**ఉదయం 7 గంటల కల్లా పోలింగ్ ప్రారంభించాలి... పోలింగ్ కేంద్రం లోకి ఎలాంటి ద్రవ ప్రదార్థాలు,మరణా ఆయాదాలు, మీడియా అనుమతి లేదు**

**జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** జిల్లాలో 2024 సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అధికారులు సిబ్బంది అందరు సమన్వయం తో పని చేసి విజయవంతంగా నిర్వహిద్దామని జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక జడ్పీ సమావేశం హాల్ నందు 2024 సార్వత్రిక ఎన్నికల లో బాగంగా పి ఓ లు పోలింగ్ రోజు నిర్వహించవలసిన బాధ్యతల పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 2024 సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణం లో నిర్వహిం చడానికి అధికారులు సిబ్బంది అందరు సమన్వయం తో పని చేసి విజయవంతంగా నిర్వహిద్దామన్నారు. భారత ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాల మేరకు పోలింగ్ రోజున పి ఓ విధులు నిర్వహించాలన్నారు.పి ఓ ఎన్నికల సక్రమంగా నిర్వహించడానికి పి ఓ హ్యాండ్ బుక్ ను పూర్తిగా చదివి అర్థం చేసుకుంటే మీరు చాలా సులుగా ఎన్నికలు నిర్వహించగలరన్నారు. ఉదయం 5.30 గంటలకల్లా మాక్ పోలింగ్ ను రాజకీయ పార్టీల ఏజెంట్ల చే 50 ఓట్లు మాత్రమే వేయించాలన్నారు. మాక్ పోల్ చేయకుండా పోలింగ్ ప్రారంభించకూడదని,ఉదయం 7 గంటల కల్లా పోలింగ్ ప్రారంభించాల న్నారు. పోలింగ్ కేంద్రం లోకి ఎలాంటి ద్రవ ప్రదార్థాలు,మరణా ఆయాదలు, మీడియా అనుమతి లేదన్నారు.పి ఓ డైరీ ఎప్పటి కప్పుడు పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి మూడు కాపీలు తయ్యార్ చేయాలన్నారు. 17 (సి) ని రాజకీయ పార్టీల ఏజెంట్ల కు అందజేయాలన్నారు.మీకు కేటాయించిన నియోజకవర్గం లో ఆర్ ఓ ఆధ్వర్యంలో రెండో విడత శిక్షణ ఇవ్వడం జరుగుతు ందన్నారు. మీకు అందరికి పార్మం 12 ఇవ్వడం జరుగుతుంది.దీనితో పాటుగా మీ ఓటర్ ఐడి కార్డు, పి ఓ గా డ్యూటీ కాపీని జిరాక్స్ కాపీలు తీసుకొని రావాలన్నారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొని అధికారులు ఆయా నియోజకవర్గాలకు సంబంధించి డ్రాప్ బాక్సులో పోస్టల్ బ్యాలెట్ వేయవచ్చని తెలిపారు.పి ఓ లు, ఏపీఓ లు ఇతర పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రానికి వెళ్లే ముందు రోజు డిస్ప్యాసింగ్ కేంద్రం నందు తిరిగి ఈవీఎంల అప్పగించే వరకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు.ఈ సి ఐ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఉద్యోగుల ఎన్నికల విధులు వేయడం జరిగిందన్నారు. గర్భవతులకు, బాలింత లకు ,నడవలేని వారికి, దయాలసిస్ క్యాన్సర్ పేషెంట్లకు మాత్రమే ఎన్నికల్లో మినహాయింపు లేదన్నారు.ఈ సందర్భంగా మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్ సౌందరాజన్, ఉమమహేశ్వర రెడ్డి, మాదవయ్య ఎన్నికల ప్రక్రియ గురించి పి ఓ లకు శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బి సి కార్పొరేషన్ ఈ డి. బి.శ్రీదేవి, డిప్యూటీ కలెక్టర్ శివయ్య, పిఓలు పాల్గొన్నారు.



## రోజా సీటు పార్టీకే నష్టం

**- మేము పార్టీకి విధేయులం...రోజా కుటుంబానికి కాదు**

**- తేల్చిచెప్పిన నగరి నియోజకవర్గ వైసీపీ ముఖ్య నేతలు**

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:తన కుటుంబం, తన స్వలాభం కోసం పాకులాడే మంత్రి రోజా తమకు అవసరం లేదని, ఆమె గెలుపు కోసం పనిచేసిన నాయకులను, ప్రజలను మోసం రోజా మోసం చేసిందని, అలాంటి రోజాకు మళ్ళీ నగరి నియోజకవర్గం ఎమ్మెల్యే సీటు ఇస్తే పార్టీనష్టపోక తప్పదని, తామెవ్వరం పనిచేయబోమని నగరి నియోజక వర్గంలోని నింద్ర, పుత్తూరు, వడమాల పేట, విజయపురం, నగరి మండలాలకు చెందిన వైసిపి నాయకులు తేల్చి చెప్పారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వడమాలపేట జడ్పిటిసి సభ్యుడు మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే మంత్రి రోజా పట్ల నగరి నియోజకవర్గ ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, నియోజకవర్గ వైసిపి క్యాడర్ ఆమె ప్రవర్తన పట్లతో తీవ్ర మనస్థాపన చెందారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్థాపించిన పార్టీ తామంతా విధేయులుగా ఉంటామని.... రోజా కుటుంబానికి మాత్రం తమ విధేయులం కాదు అని స్పష్టం చేశారు. జగన్ నాయకత్వంలో పనిచేయడానికి తమ సిద్ధంగా ఉన్నామని, కానీ మంత్రి రోజాకు ఎన్నికల్లో ఎటువంటి సహకారం అందివ్వమన్నారు. ఇదే విషయాన్ని అధిష్టానంకు తెలిపిన అధిష్టానం తమకు నగరి సీటుపై ఇప్పటవరకు స్పష్టత ఇవ్వలేదన్నారు. నగరి నియోజకవర్గ వైసిపి పార్టీ క్యాడర్ కు వ్యతిరేకంగా అధిష్టానం నిర్ణయం తీసుకుంటే నగరి స్థానాన్ని పార్టీ కోల్పోవాల్సి వస్తుందన్నారు. తాము సీఎం జగన్ కోసం పనిచేస్తా మీ తప్ప రోజా కోసం ఎన్నికల్లో పనిచేయలేమన్నారు. మాజీ ఎంపీపీ ఎలుమలై(అమ్ములు) మాట్లాడుతూ రోజా కోసం ఎన్నికల్లో కష్టపడి ఆమెను ఎమ్మెల్యేను, మంత్రిని చేస్తే ఇప్పుడు మమ్మల్ని వేధిస్తోందని, అధికారం చేతబెట్టుకుని ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. ఆమె ప్రవర్తన నచ్చక పార్టీ వేరొక వ్యక్తికి నగరి ఎమ్మెల్యే సీటును ఇవ్వాలని అధిష్టానానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. మాతో సంప్రదింపులు జరపకుండానే కేజే కుమార్ కు సంబంధించిన వ్యక్తులు సామాజిక మీడియాలో తప్పుడు వదంతులు సృష్టించేలా మాట్లాడారని, ఆ వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికైనా అధిష్టానం నగరి స్థానంపై పునరాలోచించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా జగన్ ముద్దు-రోజా వద్దు ప్లే కార్డులను ప్రదర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో ఎంపీటీసీ లక్ష్మీపతిరాజు, మాజీ సర్పంచ్ రవిశేఖర్ రాజు, ఎంపీటీసీ రెడ్డి వారి భాస్కర్ రెడ్డి, సర్పంచి తులసీరామ్ రెడ్డి, మునీంద్ర, వాసుదేవ రెడ్డి పాల్గొన్నారు.

## నాది నాన్ లోకల్ కాదు ...లోకల్

**- నేనే తిరుపతి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థిని -**
**నన్ను మార్చే ప్రసక్తే లేదు-**
**పవన్ కళ్యాణ్ మాటతప్పు**
**- పొత్తుల్లో కుమ్ములాట మామూలే...!-**
**త్వరలో ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేస్తాం...**
**అందరిని కలుపుకొని ముందుకు పోతా -**
**ఆరని శ్రీనివాసులు**

**తిరుపతి, మెజరన్యూస్**

నాది నాన్ లోకల్ కాదు... లోకల్ నేను తిరుపతి వాసిని. వ్యాపార రాజకీయాల నేపథ్యంలో ఎక్కడో ఒక దగ్గర పోటీ చేయాల్సిన పరిస్థితి. అలాగే బిజినెస్ చేయా ల్సిన ఉంటుంది. నాకు తిరుపతిలోనే ఇల్లు ఉంది. నేను ఎట్లా నాన్ లోకల్ అవుతాను నేను లోకల్ నే. టిడిపి జనసేన బిజెపి పార్టీ అధిష్టాన పెద్దల ఆదేశాల మేరకు తిరుపతి నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను ప్రకటించారు. మూడు పార్టీల పొత్తులు జరిగితే ఆయా పార్టీల్లో కుమ్ములాట షరా మామూలే. అంతే తప్ప మరోటి లేదు. త్వరలో తిరుపతిలో ఆ త్మీయ సమావేశాన్ని నిర్వహిస్తాం. ఆ సమావేశంలో మూడు పార్టీల పెద్దలను ఒప్పించి నేనే జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్య ర్థిగా ఏకగ్రీవంగా ఎన్నుకునే విధంగా అందరి మన్ననలను పొ ందుతా. ఒక్కసారి అవకాశం కల్పిస్తే తిరుపతిని అన్ని విధా లుగా అభివృద్ధి చేస్తానని మీడియా ఎదుట ఆరని శ్రీనివాసులు చెప్పారు. అంతకుముందు తిరుపతి నియోజకవర్గ పరిధిలోని దేవాలయాలను దర్శించుకున్న నేపథ్యంలో ముందుగా శ్రీవారి పాదాల చెంత శ్రీవారిని దర్శించుకుని కపిల్ తీర్థం శివాల యంలోని శివపార్వతులను దర్శించుకున్నారు. అనంతరం శ్రీ తాతయ్య గుంట గంగమను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బోత్ హరిప్రసాద్ పలువురు జనసేన పార్టీ నేతలు యువత పాల్గొన్నారు. అయితే టిడిపి జనసేన బిజెపి పార్టీలోని పెద్దలు ఎవరు కూడా ఆరని శ్రీనివాసులు తో పాటు రాలేదు. ఒక జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బోత్ హరిప్రసాద్ తప్ప.

## శ్రీ తాతయ్య గుంట గంగమ్మ సాక్షిగా..

**- అభి ఆప్యాయత... ఆరని శ్రీనివాసులతో అంకుల్ బాగున్నావా...!**

**- టి జె బి పొత్తుల నేపథ్యంలో ఒక పేరు వినిపిస్తోంది**

**- ఆరు నూరైనా జగన్ సంక్షేమ పథకాలు తిరుపతి అభివృద్ధి వైసీపీని గెలిపిస్తాయి**

**- వైసిపి పార్టీలోకి వలసలు వచ్చేందుకు ఆ మూడు పార్టీలోని సీనియర్లు రెడీగా ఉన్నట్లు క్రింది కేడర్ నుంచి సమాచారం ఉంది**

**- ఎవరు వైసీపీలోకి వస్తారనేది త్వరలో తెలుస్తోంది**



**తిరుపతి, మేజర్‌న్యూస్:**శ్రీ తాతయ్యగుంట గంగమ్మ సాక్షిగా... తిరుపతి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అబి ఆప్యాయత... చిత్తూరుమాజీ ఎమ్మెల్యే తిరుపతి నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరని శ్రీనివాసులనీ అంకుల్ బాగున్నావా...! అని అభినయ రెడ్డి తొలి సారిగా పలకరించారు. అంతకు ముందు శ్రీ తాతయ్యగుంట గంగమ్మను శుక్రవారం ఉదయం దర్శించుకున్న అభినయ రెడ్డి మీడియాతో మాట్లాడారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఏపీ అన్ని రంగాల్లో ముందుకు వెళుతుందన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వైసీపీని అఖండ మెజార్టీతో గెలిపిస్తారన్నారు. అంతేకాకుండా తిరుపతి రెండవ తిరుపతిగా దినదిన అభివృద్ధి చెందుతుందని అందులో భాగంగా త్వరలో తిరుపతి ఓ అతిపెద్ద సిటీ కానుందని పేర్కొన్నారు. టిడిపి జనసేన బిజెపి మూడు పార్టీల పొత్తులు తిరుపతి జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఒక పేరు వినిపిస్తుందని తెలిపారు. అయితే జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజలకు బాసటగా నిలుస్తున్నాయని తెలిపారు. ఆరు నూరైనా రానున్న ఎన్నికల్లో వైసిపి అఖండ మెజార్టీతో గెలుస్తుందని భూమన అభినయ రెడ్డి ఆశా భావం వ్యక్తం చేశారు. శ్రీ తాతయ్యగుంట గంగమ్మ అమ్మవారిని దర్శించుకున్న వారిలో భూమన అభినయ రెడ్డితో పాటు వైసీపీ నేతలు మహిళా నేతలు కార్యకర్తలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏపీపీఎస్సీ గ్రూప్- 1 పరీక్ష నిర్వహణ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**తిరుపతి, మేజర్‌న్యూస్:**ఈనెల మార్చి 17తేదీన నిర్వహించనున్న ఏపీపీఎస్సీ గ్రూప్- 1 పరీక్ష కోసం పకడ్బందీగా ఏర్పాట్లు ఉండాలని, పరీక్ష నిర్వహణకు సిసి కెమెరాల పర్యవేక్షణ ఉంటుందని ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కి తావు ఉండరాదని జిల్లా కలెక్టర్ డా. జి లక్ష్మీ శ అన్నారు.శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఈ నెల మార్చి 17 న ఆదివారం జిల్లాలో జరగనున్న గ్రూప్-1 పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్ లు, లైజన్ అధికారులు సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్ -1 పరీక్షలు ఉ. 10 గంటల నుంచి మ. 12 గంటల వరకు పేపర్ -1, మధ్యాహ్నం. 2 గం.ల నుండి సాయంత్రం 4 గంటల వరకు పేపర్ -2 పరీక్షలు జరుగుతాయని తెలిపారు. పేపర్ -1 పరీక్ష కొరకు ఉదయం 9గంటల నుంచి 9.45 గంటల వరకు, పేపర్ -2 పరీక్ష కొరకు మధ్యాహ్నం ఒంటి గంట నుండి 1.45 వరకు మాత్రమే అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోనికి అనుమతి ఉంటుందని, కావున అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి సకాలంలో చేరుకోవాలని అన్నారు. పరీక్ష ఆబ్జెక్టివ్ టైప్ లో ఉంటుందని, పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆదేశాల మేరకు సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఈ పరీక్షలు నిర్వహించ బడతాయని అన్నారు.గ్రూప్- 1 పరీక్షల నిర్వహణ కు తిరుపతి పట్టణ, రూరల్ పరిధిలో 16 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని 9,377 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, 16 మంది లైజన్ ఆఫీసర్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో జరగబోయే ఏపిపిఎస్సి గ్రూప్ 1 పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులు ఏదేని సమాచారం కొరకు కంట్రోల్ రూం నంబర్లను 9000665565, 9676928804 ఫోన్ ద్వారా సంప్రదించవచ్చునని, పరీక్ష మొదలైన దగ్గర్నుంచి పూర్తయ్యే వరకు పరీక్ష కేంద్రాల నుంచి అభ్యర్థులు బయటకు వెళ్లేందుకు అనుమతి లేదని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద త్రాగునీరు, ఓఆర్ఎస్ మెడికల్ కిట్ తో పాటు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని వైద్య శాఖ అధికారులకు, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ వారిని ఆదేశించారు. జిల్లాలో గ్రూప్ -1 పరీక్షలు ప్రశాంతంగా పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పెంచల కిషోర్, ఆర్డీఓ తిరుపతి నిశాంత్ రెడ్డి, లైజన్ అధికారులు, పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లు, తదితరులు హాజరయ్యారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు
(బ్రాంచ్ మేనేజర్)
ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ
(రీజనల్ మేనేజర్)
ఫోన్ నెంబర్ : 6301107116

15సీ
ర్58